సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
11 సోమవారం, మార్చి 2024 పేజీలు: 08

## టీడీపీ, జనసేన భారీ స్కూటర్ ర్యాలీతో
# బి కొత్తకోట పసుపుమయం...



2 లో

# పొత్తు పొడిచింది టెన్షన్ మొదలైంది!

## ఎవరి సీటుకి ఎసరొచ్చేనో!




**రాజంపేట పార్లమెంట్,జమ్మల మడుగు అసెంబ్లీపై బిజెపి గురి**

**ఉమ్మడి జిల్లాలో మారనున్న రాజకీయ సమీకరణాలు**

**2014 ఎన్నికలు రిపీటవుతాయంటున్న శ్రేణులు**

ఎట్టకేలకు 2014 ఎన్నికల పొత్తు 2024 లోనూ పొడిచింది. 2014 ఎన్నికల్లో టిడిపి బీజేపీలు ఎన్నికల్లో పోటీ చేయగా జనసేన మద్దతు ప్రకటించి ముగ్గురు కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చారు. 2019 ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంతో వైఎస్ఆర్సిపి పార్టీ కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించింది. ప్రస్తుతం తిరిగి టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఉమ్మడిగా వైఎస్ఆర్సిపిని ఎదుర్కొనేందుకు తిరిగి పొత్తు కుదుర్చుకోవడంతో 2014 ఎన్నికల ఫలితాలే రిపీట్ అవుతాయంటూ మూడు పార్టీల శ్రేణులు దీమా వ్యక్తం చేస్తున్నారు. మరి కడప,అన్నమయ్య జిల్లాలలో ఈ ముగ్గురి పొత్తు వల్ల లాభము నష్టము తెలియాల్సి ఉంది.

2 లో

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందులలో సోమవారం జరిగే పలు కార్య క్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యం లో వాటికి సంబంధించినటువంటి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటక సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సోమవారం ఉదయం వైయస్సార్ సర్వజన ఆసుపత్రి, సచివాలయాల సముదాయం, వులిమెల్ల సరస్సు, వైయస్ జయమ్మ మున్సిపల్ కాంప్లెక్స్, బోలెవార్డు స్ట్రీట్ తదితర కార్యక్రమాల ప్రారంభాలకు సంబంధించి పులివెందుల మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, నూర్ భాషా రాష్ట్ర ఛైర్మెన్ రసూల్ ,రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో చర్చిస్తూ ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనన విజయ వంతానికి అవలంబించవలసినటువంటి విధి విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రమాదం జరిగితే కానీ చర్యలు ఉండవా!

## అనుంపల్లిఫారెస్ట్ చెక్పోస్ట్ దగ్గరలో స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ మరిచిన వైనం



చిట్వేలి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూర్ రోడ్డు ఇటీవల జరిగిన ప్రమాదా లలో వ్యక్తులు కూడా మరణించడం జరిగింది ఇటీవల బాకరపురం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్పీడ్ బ్రేకర్లు లేక వాహనాన్ని స్లో చేసే విధానం ఉండి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదేమో నష్టం జరిగిపోయిన తర్వాత చర్యలు తీసుకోవడం సంబంధిత డిపార్ట్మెంట్ల వారికి అలవాటు అయి పోయింది ప్రస్తుతం ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేసి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం సంతోషం అయినప్పటికీ కానీ అనుంపల్లి దగ్గర ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీప ప్రాంతంలోస్పీడ్ బ్రేకర్లు వేశారు మార్కింగ్ మరి చారు అని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఇంత వరకు వాటి పైన ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది ఇలా ప్రమాదాల జరిగితే కానీ నిర్ణయాలు తీసుకోరా అని విమర్శలు సంబంధిత డిపార్ట్మెంట్ పైన విమర్శలు వస్తున్నాయి చిట్వేలి లో పాత చర్చికి దగ్గర భారీ వృక్షము ఎండిపోయి ఉంటే తొలగించే వారు లేక సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారుచిట్వేలి రాపూర్ రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ కు దగ్గరలో అనుంపల్లి గ్రామ సమీపంలో రోడ్ల భవనాల శాఖ వారు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు అంతవరకు బాగానే ఉన్నా వారు చేసిన చిన్న పొరపాటు చాలామందికి అక్కడ ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి వర్షాకాలంలో సరిహద్దు ప్రాంతం నుంచి వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారులకు అవి సమస్యగా తయారయ్యాయి స్పీడ్ బ్రేకర్ లు ఉన్న విషయం తెలియక వారు వేగంగా ప్రయాణించడంతో చాలామంది అక్కడ అదుపుతప్పి అనేక ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలియజేస్తు న్నారు చిన్న చిన్న పొరపాటులే రేపు పెద్ద ప్రమాదాలు జరగవు అనడానికి ఎవరు గ్యారెంటీ ఇవ్వగలరు ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ వారు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన సమీప ప్రాంతంలో మార్కింగ్ ఇవ్వాలని ద్విచక్ర వాహనదారులు గ్రామ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

# మదనపల్లి లో కోట్లల్లో చిట్టిల వ్యాపారి కుచ్చుటోపి..

### చీటీల నిర్వాహకుడి ఇంటి ముందు వాగ్వాదం..

### డబ్బు చెల్లిస్తానని చెప్పడంతో సద్దుమణిగిన వివాదం...



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :: మదనపల్లిలో ఓ ప్రముఖ వ్యక్తి చీటీల వ్యాపారం చేస్తూ ప్రజలకు కుచ్చుటోపీ పెట్టాడు. కోట్లల్లో ఎగనామం పెట్టడంతో.. మోసపోయిన బాధితులు లబోదిబో అంటూ స్థానిక చీటీల నిర్వాహకుడి ఇంటి ముందు పెద్ద ఎత్తున బాధితులు చేసుకుని గొడవకు దిగారు. మదనపల్లె పట్టణంలో ఆదివారం జరిగిన ఘటనపై వివరాలు... అమ్మినేనివీధిలో ఉండే కృష్ణారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా చీటీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఇతను కొంత కాలంగా చీటీలు అయిపోయినవారికి డబ్బు తిగిరి ఇవ్వకపోవడంతో పలువురు బాధితులు ఆయన నివాసం ఉంటున్న ఇంటి వద్దకు చేరుకుని గొడవకు దిగారు. మదనపల్లెలో పెద్ద సంఖ్యలో ఆయన వద్ద చీటీలు వేస్తున్నట్లు వెల్లడౌతోంది. ఒక్కొకరికి రూ.లక్షలు డబ్బు చెల్లించాల్సి ఉండటంతో తమ డబ్బు తమకు ఇవ్వాలని గొడవకు దిగారు. సుమారు వెయ్యి మంది వరకు చీటీలు వేసినట్లు బాధితులు తెలిపారు. నమ్మకంగా ఆయన చీటీల వ్యాపారం చేసేవారని ఇప్పుడు డబ్బు ఇవ్వ కుండా తిరగబడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని బాధితులు ఇంటి వద్ద గొడవకు దిగడంతో కృష్ణారెడ్డి ఈనెల 25వ తేదీ వరకు గడువు ఇవ్వాలని డబ్బు చెల్లిస్తానని చెప్పడంతో బాధితులు వెనుతిరిగి వెళ్లారు. ఈ సంఘటన నపై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# పొత్తు పొడిచింది టెన్షన్ మొదలైంది!

కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఎన్నికల వేడి మొదలైంది. దీనికి తోడు అధికార పార్టీ జోరు మామూలుగా లేదు. వైసిపి అధినేత, ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరుతో ఇప్పటికే భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళు న్నారు. ప్రస్తుతం వైసీపీని ఎదుర్కోవాలంటే భారీగానే కష్టపడిన వచ్చిన అవసరం ఉంది. ఈ సమయంలో వైసీపీని 2014 ఎన్నికల్లో మట్టికరిపించిన పొత్తునే ఈసారి కూడా కొనసాగించాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గతంలోనే పొత్తుకుదురుచుకొని, బిజెపి అనుమతి కోసం అష్ట కష్టాలు పడి మొత్తానికి ముగ్గురి పొత్తు కుదిరేలా సఫలీకృతమయ్యారు. మరి ఈ ముగ్గురు ప్రభుత్వ వల్ల కడప అన్నమయ్య జిల్లాల్లో నీ కొందరు ఆశావహులకు మాత్రం టెన్షన్ మొదలైంది. ఇప్పటికే టిడిపి రెండు జిల్లాల్లో కలిపి ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన నియోజకవర్గాలలో బిజెపి జనసేన పార్టీలు టికెట్లు ఆశిస్తూ ఉండడంతో ఎవరి ఆశలు గల్లంతవుతాయోనని పలువురు అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. మరి బిజెపి జనసేన పార్టీలు ఈ రెండు జిల్లాలలో ఏ స్థానాల్లో పోటీ చేసేందుకు మొగ్గు చూపుతారో తెలియదు కానీ బిజెపి పొత్తు లోకి రావడంతో కూటమి మాత్రం భారీగా లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనీ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### రాజంపేట పార్లమెంట్, జమ్మలమడుగు అసెంబ్లీపై బిజెపి గురి

మూడు పార్టీలు పొత్తు పెట్టుకోవడంతో బిజెపి రాజంపేట పార్లమెంటు స్థానంతో పాటు జమ్మలమడుగు అసెంబ్లీ స్థానంపై కూడా గురిపెట్టింది. రాజంపేట పార్లమెంటు స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లేదా మరొకరు పోటీ చేస్తారని, అలాగే జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుండి బిజెపి తరపున మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి పోటీ చేస్తారని జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరి ఇరువురు ఆయా ప్రాంతాలలో గట్టి నేతలు కావడం గెలుపోటలను ప్రభావితం చేసే అవకాశం మెండుగా ఉండడంతో పొత్తు ధర్మంలో భాగంగా ఈ రెండు స్థానాలను బిజెపి తీసుకొని పోటీ చేసే అవకాశాలున్నట్లు సమాచారం.

### హిందువుల ఓట్లు ప్రభావితం చేసేనా?

ప్రస్తుతం ఎక్కడ చూసినా హిందుత్వ ఎజెండా మార్మోగుతుంది. దీనికి ప్రధాన కారణం ఇటీవల కాలంలో అయోధ్య రామ నిర్మాణం తో పాటు సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవించేలా బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉండడం తో ఈసారి మెజార్టీ హిందువులు బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో టిడిపి జనసేన కూటమిలో బిజెపి చేరడంతో మెజార్టీ హిందువులు కూటమికి మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. మరి బిజెపి కి దేశం మొత్తంలో ఉన్న మేనియా ఆంధ్రప్రదేశ్లో కూటమికి కలిసి వస్తుందో లేదో వేచి చూడాలి.

### మోడీ చరిష్మా పనిచేసేనా?

భారత ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ చేస్తున్న కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్న తరుణంలో బిజెపి కూటమిలో చేరి ఉమ్మడిగా పోటీ చేస్తున్నాడంతో తప్పనిసరిగా పార్లమెంటు స్థానాలలో మోడీ చరిష్మా పనిచేస్తుందని, అసెంబ్లీ స్థానాల్లో కూడా కూటమి విజయానికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కడప అన్నమయ్య జిల్లాకు సంబంధించి ప్రస్తుతం ఎక్కడ చూసినా పొత్తు పొడిచింది ఇక యుద్ధం మొదలైంది అనే మాటలు వినిపిస్తున్నాయి. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన మాదిరిగానే 2024 లో కూడా విజయం సాధిస్తామని మూడు పార్టీల నాయకులు దీమా వ్యక్తం చేస్తుంటే అధికార వైఎస్ఆర్సిపి మాత్రం 175 కు 175 సీట్లు గెలుస్తామని దూసుకుపోతుంది. మరి మోడీ నేతృత్వంలోని బిజెపి చరిష్మా, చంద్రబాబు చాణక్యత, పవన్ కళ్యాణ్ ఫాలోయింగ్ కూటమిని విజయం వైపు నడిపిస్తాయేమో వెజ్ చూడాలి.

మొదటిపేజీ తరువాయి

# టీడీపీ, జనసేన భారీ స్కూటర్ ర్యాలీతో బి కొత్తకోట పసుపుమయం...

ములకలచెరువు, మేజర్ న్యూస్, మార్చి 10:బి కొత్తకోట మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, జనసేన ఇంచార్జ్ సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ స్కూటర్ ర్యాలీ వేలాదిమంది తో జన ప్రభంజనంగా మారింది. ఉదయం జయచంద్రారెడ్డి, సాయినాథ్ ల నేతృత్వంలో జరిగిన తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమ్మేళనా సమావేశానికి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకుల సారథిలో వేలాదిగా కార్యకర్తలు తరలి రావడంతో బి కొత్తకోట నగర పంచాయితీ జనసంద్రంగా మారి జయహో జయచంద్ర రెడ్డి నినాదాలతో మారు మ్రోగింది. ఇరువురు నాయకులు బి కొత్తకోట లో ప్రవేశించగానే వేలాదిగా కార్యకర్తలు నిలువెత్తు పూలమాలలతో ముంచెత్తి ఉక్కిరి బిక్కిరి చేశారు. సమావేశానికి తరలివచ్చిన కార్యకర్తలు నాయకులతో పురవీధుల్లో భారీ స్కూటర్ ర్యాలీ ప్రారంభించి వారిని ఉత్తేజపరిచారు. కార్యకర్తలు చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి. జయహో జయ చంద్రారెడ్డి, నినాదాలు చేస్తూ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సభకు చేరుకున్నారు. బైక్ ర్యాలీ సందర్భంగా అశేష టిడిపి, జనసేన జనవాహినితో స్తంభించిపోయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను గెలిపించండి". టిడిపి-జనసేన ను రెండు కళ్ళుగా చూసుకుంటాను అంటూ జయ చంద్రారెడ్డి హామీ ఇచ్చారు,వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నా మీద నమ్మకంతో నన్ను గెలిపించండి. భవిష్యత్తులో టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలను రెండు కళ్ళుగా కాపాడుకుంటానని సభాముఖంగా ఆయన హర్షద్వానాల మధ్య హామీ ఇచ్చారు. ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని రకాల వెనుకబాటుతనాన్ని గుర్తించానని ఇందుకు పరిష్కారం కోసమే నిస్వార్థంగా రాజకీయ రంగాన్ని ఎంచుకొని తంబళ్లపల్లె అభివృద్ధి కోసం నా సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు ఉన్న రైతులు వ్యవసాయానికి దూరంగా ఉండడం విచారకరమని ఇందుకు ప్రభుత్వాలు సహకరించకపోవడం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక జీవనోపాధికి రైతులు వలస బాట పట్టడం బాధేస్తుందన్నారు. ఒకప్పుడు సస్యశ్యామలంగా ఉన్న తంబళ్లపల్లె నేడు కరువుకు కేరాఫ్ అడ్రస్ గా మారడం మన పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు వనరులు ఉన్న సద్వినియోగం చేసుకోలేకపోతున్నట్లు చెప్పారు. మన టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు ఆర్గానిక్ వ్యవసాయం తో పాటు సాగునీటి వనరులు సద్వినియోగం, పంటలకు గిట్టుబాటు ధర, పండ్ల తోటల పెంపకం, ఎగుమతి, కూలీలకు నిరంతర పని, ప్రతి గడపలోని ఆడ మగ తేడా లేకుండా చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించడానికి



కృషి చేస్తానన్నారు. హంద్రీనీవా నీటితో వ్యవసాయాన్ని పండుగ చేసి ప్రతి ప్రాజెక్టు ఆయకట్టులో సాగునీరు పారించి ప్రతి రైతు పచ్చగా ఉండేలా చూస్తానన్నారు. నేడు మన పార్టీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు బీసీ డిక్లరేషన్, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లు పునరుద్ధరించి వారిని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అదేవిధంగా చేతివృత్తులు, చేనేత కార్మికుల సమస్యలపై అధినేత చంద్రబాబుతో సంప్రదించి పరిష్కారానికి సదుగులు వేస్తానన్నారు. భవిష్యత్తులో తంబళ్లపల్లె ప్రజల అభివృద్ధి, మన బిడ్డల భవిష్యత్తు కోసం నేను వేసే ప్రతి అడుగులో టిడిపి-జనసేన అడుగుజాడలే ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. కార్యకర్తలు నేటి నుండే ఈ అరాచక వైకాపాలన తరిమి కొట్టడానికి వీర సైనికుడిలా పోరాట పటిమ చేయాలని ఇందుకు మీకు అండగా నిలవడానికి టిడిపి, జనసేన అధినాయకులతోపాటు మేము ముందు ఉంటామని హామీ ఇచ్చారు. సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె లో దుష్ట, అరాచక, దౌర్జన్య పాలన పోయి అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే కార్యకర్తలు సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ విజయంతో పాటు ఎమ్మెల్యేగా జయచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఈ బృహత్ కార్యం కార్యకర్తలతోనే సాధ్యమని మీరే ముందుండి నడిపించాలని కోరారు. రేపటి నుండే ఉమ్మడి మేనిఫెస్టో తో రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజా రంగం లోకి దిగి వారిని అన్ని రకాలుగా చైతన్యపరిచి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం పలువురు నాయకులు ప్రసంగిస్తూ టిడిపి అధినేత చంద్రబాబు అసెంబ్లీ టికెట్ ఇచ్చారని మన ప్రాంతం అభివృద్ధి మన యువ నాయకుడు జయచంద్ర రెడ్డి ని గెలిపించుకొని పరాయి పాలన నుండి దాస్య విముక్తికి విజృంభించాలని ఉత్సాహపరిచారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో జయచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ని గెలిపిస్తామనే నినాధాలతో కళ్యాణ మండపాన్ని హోరెత్తించారు. చివరిగా జయచంద్రారెడ్డి, సాయినాధ్ లు ఆత్మీయ సభకు హాజరైన వేలాదిమంది నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

వీరబల్లి, మేజర్ న్యూస్: రాజంపేట ఎంపి గా మిథున్ రెడ్డీ నీ, ఎమ్మెల్యే గా ఆకేపాటి అమర్నాథరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎక్స్ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి కార్యకర్తలను కోరారు. ఆదివారం వీరబల్లి వైసిపి కార్యకర్తల సమావేశంలో ఎక్స్ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పివి మిథున్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 600 పేజీలు హామీలు ఇచ్చాడు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాలలో నవరత్న పథకాలు ఏర్పాటు చేసి ప్రతి పంచాయతీ నందు గ్రామ సచివాలయాలు ఏర్పాటు ద్వారా వాలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యల పరిష్కరించాడని ఆయన అన్నారు.సీనియర్ న్యాయవాది పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ నిలబడాలంటే కార్యకర్తలు బాగా కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు భారతదేశంలో మొనగాడు ఒక్కడేనని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ ఐదు సంవత్సరాలలో విద్యార్థులకు అమ్మ ఒడి తెలుగు మీడియం చదివే విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పిల్లలకు మంచి బ్యాగులు పుస్తకాలు 108 ఆరోగ్యశ్రీ అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు రెండు జిల్లాల జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మనమందరం వైయస్సార్ కుటుంబ సభ్యులమని కలిసిమెలిసి పనిచేయాలని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు సంవత్సరాలలో 100% ఇచ్చిన హామీలు నెరవేర్చినారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు నవరత్న పథకాలు ప్రతి ఒక్కరికి అందినాయని ఆయన అన్నారు పేదవాడి అభివృద్ధి సంక్షేమం ప్రజలను పూర్తిగా నమ్మిన జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ 2024వ సంవత్సరంలో ఫ్యాన్



గుర్తుకు ఓటు వేయాలని ఆయన అన్నారు ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి మండలానికి 18 వేల కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి ప్రతి పల్లెకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి ఒక ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్ అన్నకు ఎంపీ అభ్యర్థి నాకు ఓటు ఎన్నికలలో వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని మంచినీటి సౌకర్యం కల్పిస్తామని ఇరిగేషన్ ద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు గాలివీటి విజయసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు చిన్న చిన్న సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు గ్రామాలలో నీటి సమస్య లేకుండా వేసవికాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి.

## ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు ఓబయ్య



కలసపాడు మేజర్ న్యూస్: మహిళల ఆశాజ్యోతి స్త్రీ విద్యాప్రదాత మాతా సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు సి ఓబయ్య పేర్కొన్నారు.బాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు అధ్యక్షతన.ఆదివారం కలసపాడులోని బాస్ సొసైటీ కార్యాలయం నందు, స్త్రీ విద్యా దాత సావిత్రి బాయి పూలే 127 వ వర్ధంతి కార్యక్రమంలో బాగంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మేధావులు అన్ని వర్గాల మహిళామణులు ప్రజలు భారతదేశపు ప్ర ప్రథమ మహిళా ఉపాధ్యాయిని అయిన మాతా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనం తరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే,మాతా సావిత్రి బాయి పూలే ద్వార దళిత బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన మహి ళలకు విద్యను అభ్యసించే అవకాశం కల్పించి తన శ్రీమతి గారైన సావిత్రి బాయి పూలే పేరుతో దేశవ్యాప్తంగా మహిళలకు ఉపాధ్యాయులుగా అయ్యే అవకాశాన్ని కల్పించారని మహాత్ములైన జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో భాగంగా స్త్రీ విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే ద్వార మహిళా జాతి లోప్రతి ఒక్కరూ విద్యావంతులనుగా చేసుకొనే అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలకు కల్పించడం అభినందనీయం అని కొనియాడారు. మహెూన్నత మైన ఆశయాన్ని నెరవేర్చిన సావిత్రిబాయి పూలే కు బలహీన వర్గాలైన ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను దళిత వేదిక పోరుమామిల్ల మండల కార్య దర్శి లక్కినెని ఆనంద్, కాశి నాయన మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షుడు వరికుంట్ల బాల ఓబయ్యపలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుని పై కత్తి తో దాడి...

పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మార్చి10 :పెద్దమండ్యం మండలంలోని బురుజుకుర్వపల్లి కు చెందిన కె. లక్ష్మీ పతి (26) పై శనివారం రాత్రి గెలసంవారిపల్లికి చెందిన బి శ్రీకాంత్ కత్తి తో దాడి చేసినట్లు అతని తల్లి భూదేవి ఆదివారం పోలీసు లకు పిర్యాదు చేసింది. పిర్యాదు మేరకు వివరాలు లక్ష్మీ పతి డ్రైవర్ గా పనిచేసున్నాడు అయితే భావ అదినారాయణ టోమోట తోటలో గుర్తు తెలియని వ్యక్తులు టమాటా లు చోరీ చేశారని విషయం పై విచారించారు.ఆ తర్వాత నాకుమారుడు మరియు అశోక్ కుమార్ , నాగమల్ రెడ్డి ద్విచక్ర వాహనాలలో వెళ్తుండగా గెలసంవారిపల్లికి చెందిన బి శ్రీనివాసులు కుమారుడు శ్రీకాంత్ దారికాచి లక్ష్మీపతిని చంపాలని ఉద్యే శముతో కత్తితో వీపు పైన పొడిచాడు అని పిర్యాదులో తెలిపారు .పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# షేక్ బాబా వల్లి ఆధ్వర్యంలో 300 కుటుంబాలు వైసీపీలో చేరిక



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ 2 లో వైసిపి నాయకులు బాబావల్లి ఆధ్వర్యంలో సుమారు 300 కుటుంబాలు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు వారిని సాదరంగా ఆహ్వానిస్తూ వైసిపి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగన్ కు తోడుగా నిలవాలని అమృత నగర్ లోని యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు సాన బోయిన శేఖర్ యాదవ్ కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మీనారాయణ రెడ్డి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తన తండ్రి జ్ఞాపకార్థం చిన్నారులకు అల్పాహారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : తన తండ్రి కీర్తిశేషులు దుబ్బిగాళ్ల నర సింహులు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం కుమారుడు దుబ్బిగాళ్ల భాస్కర్ ఆదివారం పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుపుపడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాల లోని విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దుబ్బి గాళ్ల భాస్కర్ మాట్లాడుతూ మా తండ్రి నరసింహులు మరణించి సుమారు ఆరు సంవత్సరాలు కావస్తోందని ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది అనాథ ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.తన తండ్రి వర్ధంతిని చిన్నారుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. చైతన్య ఆశ్రమంలో చిన్నారులకు సౌకర్యాలు చాలా బాగున్నాయని కితాబు నిచ్చారు.ఈ కార్యక్రమంలో దుబ్బిగాళ్ల భాస్కర్ కుటుంబ సభ్యులు డి. తులసమ్మ, డి.శివ కుమారి, డి.దేవాన్ష్,డి.హేమశ్రీ పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు మదర్ థెరిసా సేవ వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మేనల్లుడు, జి.పద్మావత మ్మ ప్రతాప్ రెడ్డి మనవడు, జి.హరిత కుమారుడు అయిన కె.లిఖిత్ సుందర్ రెడ్డి 16వ పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దుటూరు మదర్ థెరిసా సేవ వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శూలం లక్ష్మీదేవి శూలం బాలరాజు, కొండయ్య పాల్గొన్నారు శూలం బాలరాజు మాట్లాడుతూ ఇలా పుట్టినరోజులకు అంగుళాలు ఆర్భాటాలు చేయకుండా వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం చాలా మంచిది అన్నారు

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: శ్రీనివాసపురం గోపవరం పంచా యతీ లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి ఇంచార్జి .జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మార్తల సుబ్బారెడ్డి,మార్తల ప్రతాపరెడ్డి,పెద్దన్న, ఓబుల్ రెడ్డి, అంగడి శ్రీనివాసులు, కిట్టు గంగా సుధాకర్ యాదవ్ , రమణాచారి, నాగ రాజు ఆచారి , కృష్ణ యాదవ్, రబ్బా నరేష్, రామలింగ, శివ, గురు శశి ధర్ రెడ్డి, గోపవరం గగ్గు టూరి గౌస్ మోహిద్దీన్, ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి,5 వార్డ్ బొమ్మిరెడ్డి ప్రసాద్, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అమృత నగర్ ఫయాజ్, సుబ్బరాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య ,41 వార్డ్ శూలం శివప్రసాద్,37 పొట్టిపాటి గంగాధర్, 36 వార్డ్ కృష్ణారెడ్డి, చెన్నంరాజు పల్లె నాశ్యం వెంకటసుబ్బయ్య,33 వార్డ్ ఉస్మాన్,పూల వెంకటేష్, 39 వార్డ్ చారి,6 వార్డ్ కమల్ భాష, చౌటపల్లి శివ నరసింహులు, నాగయ్య పల్లె పెంచల్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం జగన్

## - మదనపల్లి వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



మదనపల్లె,మేజర్ న్యూస్ : క్రిస్టియన్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పేర్కొన్నారు. ఆదివారం క్రైస్తవ సోదరులు నిర్వహించిన పోతరల పండగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా పాస్టర్ల తో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి జగన్ పాలన సాగిస్తున్నారన్నారు.ముఖ్యంగా క్రైస్తవుల అభ్యు న్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు.చర్చిల మరమ్మతులు, పునర్ని ర్మాణం, పాస్టర్ల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు .క్రైస్తవుల కోసం ఎంతో చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని,వైఎస్ఆర్సిపి ప్రభు త్వాన్ని మరోసారి ఆదరించాలన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,రఫీక్ అహ్మద్, నిమ్మనపల్లి సర్పంచ్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి

**36 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్**
**రూ.4,27,150 లక్షల నగదు స్వాధీనం**

కొత్తకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గంలోని బి కొత్తకోట పోలీసులు శనివారం జూదం స్థావరాలపై దాడులు నిర్వహించి 36 మందిని శనివారం అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారి నుంచి రూ. 4, 27, 150 లక్షలను సీజ్ చేశారు. పేకాట రాయల అరెస్టుకు సంబంధించి సీఐ సూర్యనారాయణ మీడియాకు తెలిపిన వివరాలు.. బి .కొత్తకోటలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు మందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి పేకాట స్థావరంపై దాడులు జరిపి గ్యాంబ్లింగ్ ఆడుతున్న సుమారు 36 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 4,27,150లక్షల నగదును స్వాధీనం చేసుకొని 36 మందిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారి మీద ఏపీ గేమింగ్ యాక్టివ్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

## జలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**పోలీస్ శాఖ అండగా ఉంటుంది**
**ఫ్లాగ్ మార్చ్ నిర్వహణలో సీఐ రామకృష్ణారెడ్డి.**



వల్లూరు మేజర్న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశానుసారంగా కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వల్లూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంక టరమ ణ పోలీస్ సిబ్బందితో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని అంబవరం, కొప్పోలి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు, ఎన్నికలను ప్రశాంతయు తంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం మాకు అందించాలని ప్రజలను కోరారు.

## సిపి నుండి 35 కుటుంబాలు టిడిపిలో చేరిక



పోరుమామిళ్ల మేజర్న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ కొత్త రామాయణపు వీధి బూత్ నెంబర్ 79 లో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ ,యువ నాయకులు రితేష్రెడ్డి, తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి అభ్యర్థి బొజ్జ రోషన్న ఆధ్వర్యంలో అలాగే సీతా వెంకటసుబ్బయ్య, సీత బాలాజీల నాయకత్వంలో వార్డు మెంబర్ లకిడి నారా యణ, లకిడి రఘురాములు ,అంజమ్మ, రామసుబ్బమ్మ, చిన్న నారాయణ, మేకల చిన్న బాలయ్య తదితరులు వైసిపి నుండి 35 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. యువతకు నిరుద్యోగ సమస్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇలాంటి సమస్యలు తొలగిపోతాయన్నారు. 2024లో జరగబోవు ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న ను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ ,పట్టణ అధ్యక్షుడు మస్తాన్ ,మాజీ సర్పంచ్ హబీబ్ ఉన్నిసా, పార్టీ సీనియర్ నాయకులు రామసుబ్బారావు లేత్ మిషన్ షరీఫ్ , చిన్నన్న, సుబ్బారావు, ఇమామ్ హుస్సేన్, బిజ్జా భాష , సెట్టెం ప్రతాప్, మేడిశెట్టి వెంకటేశ్వర్లు ,కరిముల్లా ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు వైసీపీలో చేరిక



యర్రగుంట్ల మేజర్న్యూస్ : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ప్రకాష్ నగర్లోని, ప్రతాప్, కంచం బాబు, కొంచెం నాగేంద్రలతో 1వ వార్డ్ ఇన్చార్జ్ ప్రశాంత్, వజ్ర డేవిడ్ ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీకి చేరారు. మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని ఎంవిఎంఆర్ ఫంక్షన్ హాల్లో నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిలమకూరు, రంగసాపు రం, కర్చుకుంట పల్లె, సున్నపురాళ్లపల్లె, ముద్దనూరు మండలం ఇంటికల పాడు కొత్తపల్లి గ్రామాల నుండి 60 కుటుంబాలు టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 15వ ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



బద్వేలు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్, జస్టిస్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో 15వ ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ ప్రొటె క్షన్ ఫోరం స్టేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈసమావేశంలో ప్రజలందరూ కూడా పాల్గొని మార్కెట్ వ్యవస్థలోనూ విద్యావ్యవస్థలోనూ వైద్య వ్యవస్థ లోను రైతుల పట్ల మహిళల పట్ల జరుగుతున్నటువంటి మోసపూరితమైనటువంటి అన్యాయాలను అరికట్టే దానికి ఈరోజు కన్స్యూమర్ రేట్ కార్యాలయంలో బద్వేలు నియోజకవర్గంలో ఉన్నటువంటి కమిటీలు అన్నిటికీ కూడా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఇటువంటి కార్యక్రమాలను ప్రతి మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లి ప్రతి స్కూల్లోనూ ప్రతి కాలేజీలలోనూ రైతులతోనూ మహిళలతోనూ అధికారులను కలుపుకొని ప్రజాచైతన్య కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేసే విధంగా ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో ఎక్కడైతే తమ హక్కులను కోల్పోయి హక్కులను కాపాడుకోలేక నిర్వీర్యం అయిపోతుంటారో వారిని చైతన్యపరిచి ప్రతివ్యవస్థ మనము రైట్ ఫోరం ద్వారా ముందుండి గవర్నమెంట్ వ్యవస్థలకు వాలంటీర్ల వ్యవస్థకు మనం సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తూ మనం ముందుండి నడపాలని కమిటీ సభ్యులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎవరికైనా కూడా న్యాయం జరగలేదని మీరు అన్యాయం అయిపోతున్నా క్రమంలో మేము సంస్థ తరఫున ముందుండి మీకు మీ విషయాలు న్యాయపరంగా ఉంటే మేము ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని తెలియజేశారు.

## శివాలయానికి మైక్ సెట్ వితరణ



నందలూరు మేజర్న్యూస్ : మండలం లోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ నారాయణ రాజుపేట గ్రామ సమీపంలో కొలువైన శ్రీ భ్రమ రాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవస్థానానికి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జంబు సూర్యనారాయణ మైక్ సెట్ వితరణగా అందజే శారు. ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త, అర్చ కులు కమ్మర సర్వేస్వర ఆచారి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ను ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయన పల్లి ఆదినారా యణ, గ్రామ నాయకులు ఎముక దుర్గయ్య,అక్కి వెంకటరమణ, తుమ్మాది శివకుమార్, పోమ్మల శివ నరసింహులు, నాయన పల్లి వెంకటసుబ్బయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పేదల చూపు కాంగ్రెస్ వైపు

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె మేజర్న్యూస్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జీవి తాలు బాగుపడుతాయని, పేద ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు.. పేదల చూపు కాంగ్రెస్ వైపు ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంది రమ్మ అభయ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇది ఒక చారిత్రక పథకమని, దేశంలోనే మొట్ట మొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రారంభిస్తుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. సంవ త్సరానికి రూ.60 వేల, ఐదేళ్లకు రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూరుతుం దన్నారు. ఏ పేద కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందులు గురి కాకుండా ఉండాలన్న సదుద్దేశంతో ఈ పథకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. వైకాపా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని కలిపిన ఇందిరమ్మ అభయ పథకానికి సాటిరావన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ 6 పథకాలు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ అభయం ముందు బలాదూర్ అన్నారు. ఇందిరమ్మ అభయం పేదలకు వరమన్నారు.

## చెట్లనునాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్**




మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎస్.బి. సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు మొక్కల కార్యక్రమం పర్యావరణాన్ని పరీక్షించాలని బాధ్యతతో గొల్లపల్లె, వెంకటాపురం ప్రాంతాల లో ఇంటింటికి చెట్లు పంపిణీ 350 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. పలుచోట్ల స్కూల్ ప్రాంగణం నందు ఆలయాల ప్రాంగణం నందు మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పై అవగాహన పెంచుతూ వాడవాడలో అవగాహన సదస్సు పై ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం పాటుపడదాం భూతాపాన్ని తగ్గించి జీవకోటి మనుగడ సాగించడానికి చెట్టు నాటే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్దాం ఆకుపచ్చని పల్లెటూర్లను భావితరాలకు బహుమతిగా ఇద్దాం చెట్లు ఈ దేశ ప్రగతికి మెట్లు చెట్లను పెంచి మనమందరం ఆరోగ్యాన్ని పెంచాలని చెట్లు మనకు ఎప్పుడు మంచే చేస్తున్నాయని మనం వాటికి ద్రోహం చేస్తున్నామని పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వకుండా బతుకుతారు కానీ ఆక్సిజన్ లేకుండా బతకలేరని క్లిష్టమైన మహమ్మారి కరోనా పరిస్థితుల్లో ఆక్సిజన్ లేక ఎంతోమంది దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయారు. అదే మనము చెట్లని పెంచి సరైన ఆక్సిజన్ ఉంటే ఇంత మంది చచ్చేవారు కాదని వృక్షో రక్షతి రక్షితః చెట్లను కాపాడితే అవే మనలను కాపాడుతాయని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు లాగా ప్రాణవాయువు నిచ్చే మొక్కలను నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కుటుంబానికి సంతానం ఇంటింటికి మొక్కలు శోభయమానమని మీ ఇంటిలో ఏ శుభకార్యమైన నీ కోసం మీ కుటుంబం కోసం సమాజం కోసం మూడు మొక్కలు నాటాలని విరివిగా మొక్కలు నాటాలని వర్షాలు కురవాలి పంటలు పండాలని మానవాళి భవిష్యత్తుకు పునాదులు వేయాలని బ్రతికి నన్నినాళ్ళు ఫలము లిచ్చుటెగాదుచచ్చిగూడ చీల్చియిచ్చు తనువు త్యాగభావమునకు తరువులే గురువులు లలిత సుగుణజాల తెలుగుబాల చెట్లు ఉన్నన్నాళ్లు తల్లిలా మనకు నీడనిస్తుంది ఫలాలను ఇస్తుంది అది చచ్చినా కూడా వంట చెరుకై మనకు మేలే చేస్తుంది ఇటువంటి త్యాగాని ఇచ్చేటువంటి చెట్టును చూసి మనమందరం నేర్చుకోవాలని మనిషికి ఉండాల్సిందే ప్రకృతి పై హక్కు కాదని పకృతి పై బాధతో ఉండాలని ప్రకృతిని ప్రేమించాలని అప్పుడే అందరూ ఆరోగ్యవంతంగా ఉంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సిద్ధవటంలో అన"కొండలు"

**కొండలు పిప్పి చేస్తున్న భూ బకాసురులు - రాత్రి వేళలో యదేచ్ఛగా తవ్వకాలు**
**చెలిరేగిపోతున్న ఇసుక మాఫియా - అడ్డగోలుగా పెన్నా నది లో అక్రమ తవ్వకాలు**
**నిద్రమత్తులో అధికారులు - భారీగా దోచుకుంటున్న మాఫియా,,**





సిద్ధవటం, మేజర్ న్యూస్ : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలో అనకొండలు పేట్రేగిపోతున్నాయి. అనకొండలు అంటే మనుషుల్ని మింగేసి పాములు అనుకునేరు కానే కాదు, ఇవి కొండలను, గుట్టలను, ఇసుకను మింగేసి అనకొండలు.సిద్ధవటం మండల పరిధిలోని శేఖరాజు పల్లి గ్రామ పంచాయతీ కొండ ప్రాంతాల్లో ఖనిజ సంపద రాత్రి వేళల్లో తరలిపోతుంది. జెసిబి యంత్రాలతో కొండలు పిప్పి చేస్తూ,అక్రమంగా గ్రావిల్ తరలిస్తూ,వేల రూపాయలు సంపాదిస్తున్నారని మండల పరిధిలోనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.సామాన్య ప్రజలకు ఇంటి అవసరాలు నిమిత్తమై పునాదులకు మట్టి కూడా దొరకడం లేదని, ధనవంతులకు, అక్రమ దారులకు యదేచ్ఛగా రాత్రి వేళల్లో కొండ సంపద తరలిస్తూ,సొమ్ము చేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక మాఫియా గ్యాంగ్ దేగనివారిపల్లి, లింగంపల్లి, పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒంటిమిట్ట మండలం పెన్నా నది నుండి అక్రమ రవాణా మోహిద్దీన్ సాహెపల్లి,బ్రాహ్మణ పల్లె, ముమ్మడి గుంటపల్లి పల్లె ప్రాంతాల మీదుగా రాత్రి వేళల్లో తరలిస్తూ భారీగానే వెనకేసుకుంటున్నారు.ఒకవేళ అధికారులు ఎవరైనా దాడులు చేసి పట్టుకుంటే ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న ఒక అధికార పార్టీ నేత ఫోన్ కాల్ తో వాహనాలు వదిలిపెడుతున్నారని మండల పరిధిలో ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారులు అక్రమ దారులపై నిఘా పెట్టి ప్రభుత్వ ఖనిజ సంపదను తరలిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఈ అనకొండల దెబ్బకి కొండలు,గుట్టలు ఇసుకే కాదు మట్టి కూడా మాయమయ్యే అవకాశాలు ఉన్నాయని జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చూడాలి అధికారులు అరికడతారో లేక ఆక్రమణ దారులతో కుమ్మక్కు అయితారో వేచి చూడాలి మరి.

## 23వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ వద్ల ఖలీల్, వద్ల దాదాపీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికి వెల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, ఈ వార్డులో సంక్షేమ 4 పథకాల ద్వారా రూ.30కోట్లు నేరుగా మహిళలకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘం నిధుల ద్వారా దాదాపు రూ.2కోట్లతో సిమెంట్ రోడ్డు, కాలువలు తదితర మౌళిక వసతులు ఏర్పాటుచేశామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రూ.1000కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొత్తబస్టాండ్ నిర్మాణం. పెన్నా నది హైలెవెల్ బ్రిడ్జి. వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను అభివృద్ధి చేశామని తెలిపారు. గత టిడిపి పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. ఏ గడప తొక్కినా జగనన్నా సంక్షేమ పథకాల లబ్ధితో చిరునవ్వుతో స్వాగతం పలికారని అన్నారు. తమ వైకాపా ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జమాల్, ఎర్రబల్లి ఇస్మాయిల్, వెంకటరమణ, రాముడెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రవాణా వాహన బీమాలో నకిలీలు ఎక్కువ ప్రమాదం జరిగితే ప్రయోజనం సున్నా

## తక్కువ ఖర్చు అవుతుందని వాహనదారుల మక్కువ

బద్వేలు మేజర్‌న్యూస్ :రవాణా వాహనాలకు ప్రతి సంవత్సరం సామర్థ్య పరీక్షలు (ఫిట్నెస్ సర్టిఫికెట్ ఎఫ్.సి) తప్పనిసరి వెహికల్ కండిషన్ చూసి రవాణా శాఖ అధికారులు ఎఫ్.సి చేస్తారు ఆసమయంలో అన్ని పత్రాలు ఉండాలి వాటిలో బీమా తప్పనిసరి కార్లకు మూడు సంవత్సరాలు ద్విచక్ర వాహనానికి ఐదు సంవత్సరాలు అద్దె వాహనాలకు ప్రతి సంవత్సరం బీమా చేయించుకోవాలి ఒక లారీకి 40వేల నుంచి 50వేలరూపాయల వరకు అలాగే ఆటోకు ఎనిమిది వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది కొంతమంది వాహనాల డ్రైవర్లు అంత మొత్తం కట్టలేక 1000 రూపాయలు నుంచి 2000 రూపాయల వరకు చెల్లించి ఏజెంట్ల ద్వారా నకిలీ బీమా పత్రం తీసుకొని వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు ఆర్టిఏ అధికారులు కూడా వాటిపై ఇచ్చిన ఏది గడువుందా అని చూసి ఓకే చేస్తున్నారు.కొద్దిరోజులకు ఏదైనా ప్రమాదంలో వెహికల్ డ్రైవర్ చనిపోతే అప్పుడు బీమా కింద నయా పైసా కూడా రాదు దీంతో ఆకుటుంబాలు వీధిన పడుతున్నాయి కడప జిల్లాలో కొంతకాలం నుంచి నకిలీ బీమా పత్రాలు వెలుగులోకి వస్తున్నాయి బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలానికి చెందిన ఒక మహిళ నకిలీ బీమా పత్రం పెట్టి తన వాహనాన్ని ఎఫ్ సి చేయించుకున్నారు బద్వేలు రవాణా శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది దీంతో అధికారులు ఆమెపై కేసు నమోదు చేశారు. అలాగే కడప నగరానికి చెందిన ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు అతని కుటుంబ సభ్యులు ప్రమాద బీమాకు దరఖాస్తు చేసుకున్నారు బీమా కంపెనీ అధికారులు వచ్చి ఆటోకు సంబంధించిన పత్రాలు పరిశీలించారు అతను అప్పటికే నకిలీ పత్రాలతో ఎఫ్ సి చేయించుకోవడం జరిగింది దీంతో కుటుంబానికి నయాపైస కూడా రాలేదు ఇలాంటివి చాలా ఉన్నాయి ముఖ్యంగా బద్వేలు పట్టణంలో ఒక వ్యక్తి నకిలీ బీమా పత్రాలు చేస్తున్నట్టు



సమాచారం ఎంతోకాలంగా ఈవ్యవహారం నడుస్తుంది కడప జిల్లాలో గత కొంతకాలం నకిలీ బీమా పత్రాలు వెలుగులోకిరావడం చర్చనీయంశంగా మారింది కడప,బద్వేలు పులివెందుల,ప్రొద్దుటూరు రవాణా శాఖ కార్యాలయాల వద్ద కొంతమంది ప్రైవేటు వ్యక్తులు దళారులు నకిలీ బీమా పత్రాలు తయారుచేస్తున్నారని ఇలాంటి వి 5,6 వస్తున్నాయని అవి చూడ్డానికి ఒరిజినల్ పత్రాలు లాగే ఉంటాయి దీంతో అధికారులు గుర్తించడం కష్టంగా మారిందని అనుమానం ఉండి బార్కోడు తనిఖీ చేస్తే తప్ప గుర్తించలేకపోతున్నా రని రవాణా శాఖ అధికారులు అన్నిటిని బార్కోడూ తనిఖీ చేయాలంటే సాధ్యం కాదు దీంతో కొంతమంది దళారులు అధికారుల కళ్ళు కప్పి నకిలీలు సృష్టించి పనులు చేయించుకుంటున్నారు అటు పోలి శాఖ ఇటు రవాణా శాఖ అధికారులు నకిలీ ఎఫ్ సి లపై స్పెషల్ డ్రైవ్ పెడితే దీనికి కొంతవరకైనా అడ్డు కట్ట పడుతుంది లేకుంటే వెహికల్ దారులు తీవ్రంగా నష్టపోతారు.

## కుందూలో నీట మునిగిన అక్క తమ్ముడు మృతి

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామానికి చెందిన హిమాంబి తమ్ముడు మస్తాన్ కుందూ నదిలో నీటమునగడంతో ఆదివారం మృత్యువాత పడ్డారు. గత కొన్ని రోజు లుగా షేక్ హిమాంబి అనారోగ్యానికి గురి కావడంతో నంద్యాల జిల్లా ఎర్రగుంటలోని దర్గా వద్ద పూజలు చేసి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కుందూ నదిలో స్నానం ఆచరించాలని తెలపడం జరిగింది ఆ క్రమంలోనే రాజుపాలెం మండలం కూలూరు సమీపంలోని కుందూనది వద్దకు హిమాంబి భర్త షేక్ ఖాజా హుస్సేన్ తమ్ముడు మస్తాన్ తో కలిసి ఆదివారం వచ్చారు. షేక్ హిమాంబి(27) తమ్ముడు పకీర మస్తాన్ (26)తో కలిసి స్నానం ఆచరించేందుకు కుందూ నదిలోని నీటిలోకి దిగారు ప్రమాదవశాత్తు లోతు నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయారు. నది ఒడ్డునే ఉన్న షేక్ ఖాజా హుస్సేన్ భార్య, బామ్మర్ది నదిలో నుంచి ఎంత సేపుటికి రాకపోవడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు అప్పటికే హిమాంబి, మస్తాన్ మృతి చెందడం కనిపించింది ఈ విషయాన్ని స్థానిక రాజుపాళెం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ సిద్దయ్య పరిశీలించారు. ఈ సంఘటనపై షేక్ ఖాజా హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు మృతదేహాలను ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన హిమాంబికి కుమారుడు, కుమార్తె మస్తాన్ కు నాలుగు నెలల కుమార్తె ఉన్నారు.

## చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ బిసిలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్ బోన్ క్లాసెస్ అని వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో బిసిలకు 33% రిజర్వేషన్ కల్పిస్తూ నెలకు రూ.4 వేలు చొప్పున 50 సంవత్సరాలు నిండిన బిసిలకు పెన్షన్ ఏర్పాటుచేస్తూ మనకోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకునివచ్చి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆదరణ లాంటి 30 సంక్షేమపథకాలు వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్ళలో రద్దుచేస్తే తిరిగి ఈ పథకాలన్నీ కొనసాగించి 5 వేలకోట్లతో పరికరాలను, పనిముట్లను అందించే విధంగా పునరుద్ధరిస్తూ మన బిసిలకు విదేశీవిద్య,పెళ్ళికానుకలు తదితర పథకాలను ప్రవేశపెట్టిన చంద్రన్న కు మద్దతు తెలిపి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా రామాలయం





పుల్లంపేట, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పుల్లంపేటలోని శివా లయం పక్కనే ఉన్న పురాతన రామాలయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. నిత్యం కొందరు యువకులు ఇక్కడ అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడుతున్నట్లు చుట్టుపక్కల వారు తెలియజేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, ప్రస్తుతం ఈ రామాలయం లో రోజు వారి పూజా కార్యక్రమాలు జరగకపోవడంతో రామాలయం చుట్టుపక్కల మందు బాటిళ్లు, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నాయని, ప్రతిరోజు ఇక్కడ మందు బాబులు తిష్ట వేసి వచ్చి పోయే వారిని వేధించుకుంటున్నారని పలువురు తెలియజేస్తు న్నారు. ముఖ్యంగా శివాలయం పక్కనే ఈ పురాతన రామాలయం ఉండ డంతో అటువైపు వెళ్లే మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చాలా కాలం నుండి ఈ రామాలయం మనుగడలో లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రమై చుట్టుపక్కల నివాసం ఉండే వారికి కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. కావున అధికారులు స్పందించి ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకొని రామా లయం పవిత్రతను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అలాగే రామాలయంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా చూడాలంటే సదరు రామాలయానికి సంబంధించిన వ్యక్తులు హిందూ ధార్మిక సంఘాల కైనా ఈ రామాలయం ని అప్పగిస్తే తామే దగ్గర ఉండి దీప దూప నైవేద్యాలను ఏర్పాటు చేస్తామని హిందూ సంఘాలు తెలియజేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రామాలయంలో అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా చర్యలు తీసుకొని హిందువుల మనోభావాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# విద్యుత్ ప్రమాదపు అంచున మైదుకూరు పట్టణ ప్రజలు

మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజలు నివసించే నివాసాల మీదనే తక్కువ ఎత్తులో మూడు, నాలుగు అడుగుల ఎత్తులో విద్యుత్ వైర్లు వెల్తు ఉన్నా ప్రజలు విద్యుత్ అధికారులకు తెలియజేస్తా ఉన్న స్పందించడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు నేత రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆవుల వెంకటరమణ ఉరఫ్ ఏవి.రమణ అన్నారు. మైదుకూరు పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో సమస్య ఉన్న ప్రాంతాన్ని రైతు సేవా సమితి పట్టణ నాయకులు రాజా, అహ్మద్ లతో కలిసి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ 2008వ సంవత్సరం కాలనీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం విద్యుత్ అధికారులకు ప్రజలు సమస్య గురించి తెలియజేస్తా ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఒక వ్యక్తి ప్రమాదపు బారిన పడి దాదాపు మూడు లక్షలు వరకు ఖర్చు పెట్టుకున్నాడని గడప ,గడపకు కార్యక్రమంలో భాగంగా కాలనీకి వచ్చిన మైదుకూరు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి గారికి సమస్యను తెలియజేస్తే విద్యుత్ %ఖువ% గారు ఆఫీస్ కొచ్చి కలవమని చెప్పితే రైతు సేవా సమితి పట్టణ నాయకులు రాజా గారు విద్యుత్ ఆఫీస్కు వెల్లి కలిస్తే 6 వేల రూపాయలు విద్యుత్ స్తంభం మార్పిడికి ఖర్చవుతుందని ఆ డబ్బులు కడితే స్తంభం మార్పిడి చేస్తామని డిమాండ్ చేస్తున్నారని ఇది ఏ ఒక వ్యక్తి సమస్య యో ,అవసరమో రైతు అవసరమైతే డబ్బులు చెల్లించి మార్పిడి చేసుకుంటారని కానీ కాలనీ



ప్రజలకీ సంబంధించిన విషయం అని ఇది ప్రభుత్వమే మార్పిడి చేయాలని రమణ అన్నారు. ప్రజల మౌలిక వసతు లైన రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్, నీరు లాంటి మౌలిక వసతుల కల్పన కోసమే ప్రజల నుండి ఇంటి పన్ను రూపంలో మున్సిపల్ వారు డబ్బులు రాబడు తున్నారు. మళ్లీ ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ ఏఈ డబ్బులు డిమాండ్ చేయడం భావ్యం కాదని సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు విద్యుత్ కార్యాలయాన్ని ప్రజలతో కలిసి నిర్బంధిస్తామని రైతు నేత రమణ తెలిపారు.

# ప్రత్యర్థులు ఎంత మంది కలిసిన సింగల్ గానే ఎన్నికలకు సిద్ధం

## ఎమ్మెల్యే డాక్టర్"సుధా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి





బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గం పరిధిలోని బద్వేలు టౌన్ శ్రీకృష్ణదేవరాయల నగర్ లో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి రథసారథంలో నిర్వహించిన ఎమ్మెల్సీ డి. సి.గోవిందరెడ్డి,ఎమ్మెల్యే సుధమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సుధమ్మను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీని 2019 ఎన్నికల సందర్భంగా అనేక రకాలుగా చంద్రబాబు దూషించారన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేశారని రాష్ట్రంలో అడుగు పెట్టినివ్వ బోమని మోడీని విమర్శించారన్నారు. మోడీని వ్యతిరేకిస్తూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా ధర్మ పోరాట సభలను నిర్వహించడాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబు,లోకేష్ ను తీవ్రంగా విమర్శించాన్నారు.కేవలం స్వార్థ రాజకీయాల కోసం ప్రస్తుతం చంద్రబాబు అటు బీజేపీ, జనసేన పార్టీ పొత్తులు చేసుకున్నారని తెలిపారు. ఒకరిపై ఒకరికి నమ్మకం విశ్వాసం లేదని, వీరికలయిక అనైతికమని, రాజకీయ ప్రయోజనా లేని పరమావధిగా పొత్తులు పెట్టుకున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి , మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి , ఏరియా కన్వీనర్లు సత్యనారాయణ , ఓబుల్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామి, సాయి కృష్ణ, నాగేశ్వరరావు,వార్డు కౌన్సిలర్ మౌలాలి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ గాజులపల్లె కేశవరెడ్డి, సింగనమల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పోల్ రెడ్డి, కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి,కొండపల్లి సుబ్బారావు, అనిల్, యాదవ సంఘం అధ్యక్షుడు గుర్రిరాజా పార్టీ నాయకులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి- జెవివి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి అని, తాను చదవడమే కాకుండా తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యి అనేకమంది మహిళలను విద్యావంతులను చేసిన ఘనత సావిత్రి బాయిదేనని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హేమాంజలి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళదినోత్సవం, సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా నేనూ... సావిత్రిబాయిని అనే పుస్తకావిష్కరణ ను చేసారు. ఈ ఆవిష్కరణ సభలో హేమాంజలి మాట్లాడుతూ ఈ సంవత్సరం మహిళాదినోత్సవ థీమ్ ప్రకారం మహిళా పెట్టుబడి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ సభకు జెవివి సమత కన్వీనర్ అధ్యక్షత వహించారు. విరసం వరలక్ష్మి మాట్లాడుతూ మహిళా దినోత్సవం శ్రామిక మహిళలదే అని విలాసవంతమైన మహిళలది కాదని అన్నారు. రోజుకు 15గంటల పని నుంచి అనేక పోరాటల ద్వారా మహిళలు 8 గంటల పని విధానాన్ని, ఓటు హక్కును, పురుషులతో సమానంగా వేతనాన్ని అందుకున్నారు. మన ఇండ్లలో మహిళల పనిని పంచుకుంటూ పిల్లల పెంపకంలో కూడా పురుషులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి మహిళ సమానత్వం కోసం కృషి చేయాలని అన్నారు. హెల్త్ అడ్వైసర్ చంద్రకళ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతిరోజు పండ్లు, కూరగాయలు, నట్స్ ఆహారంలో చేర్చాలని అన్నారు. ఆహారంలో రోజుకు ఒక్కసారైనా ఫైబర్ ఉండేలాగా చూసుకోవాలని అన్నారు. డాక్టర్ సమిత మాట్లాడుతూ ఆడపిల్ల పట్ల లింగవివక్షత సమాజం చూపకూడదని వరకట్నం ఇవ్వడాన్ని మహిళలు వ్యతి రేఖించాలని, బాల్య వివాహాలను జరగకుండా ఆపాలని అన్నారు. పుట్టిన బిడ్డ ఆడపిల్ల అయినా మగపిల్లాడైనా సమానంగా పెంచాలని అన్నారు. నేనూ.. సావిత్రిబాయిని పుస్తకాన్ని లాయర్ హరిత పరిచయం చేస్తూ ఈ పుస్తకాన్ని ఓల్గా అతి సరళమైన భాషలో తెలుగులోనికి అనువదించారని దీనిని జన విజ్ఞాన వేదిక తీసుకురావడం అభినందనీయం అని అన్నారు. చివరిగా కార్యక్రమంలో సెల్ఫ్ డిఫెన్స్ పైన థైక్వాండో ఇన్స్ట్రక్టర్ తస్లీమ్, స్టూడెంట్ సాయి శ్రవణ్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమత కన్వీనర్ దేవమణి, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత, హేమలత, మీనా,కార్తీక, సరోజ, సన, మురళీగుప్త,తవ్వా సురేష్, మధుసూదన్ రెడ్డి, పోలంకి శ్రీరాములు, ప్రకాష్, చదువులబాబు, బాలు, కో ఆర్డినేటర్స్ అభినయ్, యోచిత, అక్షయ, సాయి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య సర్వీస్ సొసైటీకి నిత్యావసరాలు వితరణ

## - దాతలను అభినందించిన సంస్థ నిర్వాహకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని,స్థానిక బర్మా వీధి నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని చిన్నారులకు ములకలచెరువు చెందిన వనజ,సతీష్ కుమార్తె చిన్నారి జోష్నిక మూడవ పుట్టినరోజుని పురస్కరించుకొని స్వీట్స్ మరియు స్నాక్స్ అందజేశారు.అదేవిధంగా సుమారు రూ.20 వేలు నిత్యావసర సరుకులు మరియు పిల్లలకు క్రీడా సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు వాల్ పేపర్స్ బాగా చదువుకోవాలని, క్రీడలలో రాణించాలని,విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు.అదేవిధంగా ఎంతోమంది తల్లిదండ్రులు లేని చిన్నారులను అక్కున చేర్చుకుని వారి ఆలనా పాలనా చూస్తూ ఉచిత విద్యను అందిస్తున్న చైతన్య సంస్థ నిర్వాహకుల సేవలు అమోఘమని కొనియాడారు.ఇందులో భాగంగా దాతలను చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్,ఆఫీస్ ఇంచార్జి పి.స్వాతి మరియు కట్ట సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఊంజల సేవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి శ్రీనివాస్ దంపతులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో శనివారం అత్యంత వైభవితంగా ఊ%శీ%జల సేవా కార్యక్రమంలో ప్రగతి శ్రీనివాస్ ధర్మపత్ని మంజుల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా మహా శివరాత్రి పండుగ సందర్భంగా రెండవ రోజు ఊంజలసేవా పూజ కార్యక్రమాలలో వీరి ఇరువురు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ వేదమంత్రాలతో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకారంతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణరెడ్డి దంపతులు, ద్వారకచర్ల భాస్కర్ రెడ్డి దంపతులు, గొంగల్ రెడ్డి రామిరెడ్డి దంపతులు, మద్దిలేటి దంపతులు భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ప్రగతి శ్రీనివాస్ దంపతులు అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో శ్రీరాములపేటలో ఎమ్మెల్సీ కార్యాలయం లో ఆదివారం ఉదయం 5 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన 8 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వై సి పి యువ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికులకు ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి :- ఏఐటియుసి



యర్రగుంట్ల మేజర్న్యూస్ : డాక్టర్ ఎంవిఆర్టిపిపి పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు కార్మికులకు జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఫిబ్రవరి నెల జీతాలను వెంటనే చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగులు చీఫ్ సెక్రటరీ జోహార్ రెడ్డికి, ఇంధన ప్రత్యేక కార్యదర్శి లేఖలు పంపించారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు ఇంటి అద్దెలు, ప్రభుత్వ కంతులు, పాఠశాల, ఫీజులు హాస్పిటల్ ఇంటి నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు జీతం పై ఆధారపడి జీవిస్తున్నారని పదవ తేదీ వచ్చిన ఇంకా జీతాలు చదివించకపోవడంతో కార్మికులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెంకో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్, కాంట్రాక్ట్ విభాగం జెన్కో కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యాదాత సంఘసంస్కర్త మాత సావిత్రిబాయి పూలే వర్ధంతి



బద్వేలు మేజర్ న్యూస్: ఆదివారం బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డు నందుగల పూలే సర్కిల్ వద్ద సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమం పూలే ఆశయ సాధనసమితి చైర్మన్ బద్వేలు గురుమూర్తి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగోళ్ల గోపాలస్వామి, యోగి వేమన యూనివర్సిటీ పాలకమండలి కొండపల్లి చిన్నసుబ్బారావు, బద్వేలు పౌరవేదిక చైర్మన్ పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయసాధన సమితి చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ స్త్రీలు చదవకూడదు అనే ఆనాటి సమాజం.లో స్త్రీ విద్య ద్వారానే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే వద్ద విద్య నేర్చుకుని భారతదేశంలోనే మొట్టమొదటి అంటరాని బాలికల విద్య కొరకు 1948లో పూణేలో తన భర్త ఏర్పాటు చేసిన పాఠశాలలో ఉపాధ్యాయులుగా స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన భారతదేశ ప్రథమమహిళ ఉపాధ్యాయుని మాతా సావిత్రిబాయిపూలే తన భర్త మహాత్మ జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడుస్తూ అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొని భర్త మరణాంతరం ఆయన ఉద్యమాలను అత్యంత ధైర్య సాహసాలతో కొనసాగించిన దీశాలి అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ నవభారత సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయిపూలే స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారుని అన్నారు. పౌర వేదిక చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎన్నో అవమానాలు భరించి స్త్రీ విద్యకు పాటుపడటం వలనే నేడు స్త్రీలు విద్యావంతులై అన్ని రంగాలలో అభివృద్ధి చెందారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి మాట్లాడుతూ మహారాష్ట్రలో 1896లో బొంబాయి నగరంలో వచ్చినటువంటి ప్లేగు వ్యాధిగ్రస్తు లను ఆసుపత్రులకు తరలిస్తూ వారికి సేవ చేస్తూ ప్లేగు వ్యాధి గురై 1897 మార్చి 10న మరణించారు ఆమె ఆశయాలకు సాధనకు మనమందరం కృషి చేయాలన్నారు సావిత్రిబాయి పూలే జయంతిని ఆమె జీవిత చరిత్ర ప్రాథమిక పాఠశాలలో పాఠ్యాంశంగా చేర్చడానికి మరియు బద్వేల్ పట్టణంలో బీసీ భవన నిర్మాణంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈకార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బయ్య యాదవ్ యూ.రమణయాదవ్ ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఏ.సత్తార్ కె.బి.రసూల్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నయ్య పూలే ఆశయ సాధన సమితి వైస్ చైర్మన్ వజ్రాల వెంకటస్వామి పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి అధికార ఎం.పిచ్చయ్య దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సౌందర్యానికి ప్రతిరూపం 'లంకమల దారుల్లో'

### సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు, ఆచార్య టి.రామప్రసాద రెడ్డి



కడప సిటీ, మేజర్ న్యూస్ : లంకమల వివేక్ రచించిన 'లంకమల దారుల్లో' పుస్తకం ప్రకృతి సౌందర్యానికి ప్రతిరూపమని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బ్రౌన్శాస్త్రి సమావేశ మందిరంలో 'లంకమల దారుల్లో' పుస్తక పరిచయ సభను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం మరియు ఇన్టు ద నేచర్ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ వివేక్ రచించిన 'లంకమల దారుల్లో' పుస్తకం కేవలం యాత్రా సందర్శన పుస్తకమే కాక విజ్ఞానదాయక, కథాంశాలతో కూడుకున్న విశ్లేషణాత్మక రచన అని అన్నారు. ఇన్టుద నేచర్ సభ్యులంతా కలసి లంకమల అభయారణ్యాన్ని రేయింబవళ్ళు తిరిగి, వారి అనుభవాలను పుస్తకంగా రూపొందించి, లంకమలను అందరికీ చేరువ చేశారన్నారు. సభాధ్యక్షులు, రాజకీయ విశ్లేషకులు శివరాచర్ల మాట్లాడుతూ అడవి అనేది ఒక సందర్భంలో భయంకరంగానూ, మరో సందర్భంలో ఆహ్లాదంగానూ కనబడుతుందని, అటవీ ప్రదేశంలో తిరగడం సాహసోపేతమైన పని అని అన్నారు. తాను ముందుండి వివేక్లాంటి ఎంతో మంది ఔత్సాహికులను ప్రోత్సహిస్తూ, ఒక కుటుంబంలా ముందుకు సాగుతున్నామన్నారు. విశిష్ట అతిథి, బద్వేలు ఆర్డీఓ ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ ఇన్టు ద నేచర్ సంస్థ ద్వారానే లంకమల ప్రాంతంలో నివసించే యానాదులకు పౌరసత్వ గుర్తింపునిస్తూ ఆధార్కార్డు మంజూరు చేయడం సాధ్యమైందన్నారు. మరో విశిష్ట అతిథి, సాయంకాలం దినపత్రిక సంపాదకులు చెన్నుపల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ వివేక్ని చిన్ననాటి నుంచి చూస్తున్నానని, తనలోని పట్టుదలే ఇంతటివాణ్ణి చేసిందన్నారు. గౌరవ అతిథి, కథారచయిత పాలగిరి విశ్వప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అందరూ పట్నం వైపు పరుగు తీస్తున్న తరుణంలో వివేక్ పల్లెవైపు, అడవి వైపు దృష్టి సారించడం విశేషమన్నారు. ఈ పుస్తకం మనిషితత్వాన్ని ఆవిష్కరించిందన్నారు. మరో గౌరవ అతిథి, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి రామాయణం మాట్లాడుతూ ఈ పుస్తకం పాఠశాల స్థాయిలో పాఠ్యాంశంగా ఉండదగిందన్నారు. మరో ఆత్మీయ అతిథి, జలధారల టీం సభ్యులు వివేక్ పులివెందుల మాట్లాడుతూ ఒక గమ్యం నిర్దేశంతో సాగే తమ ప్రయాణం అనేక మలుపులు తిరుగుతుంటుందన్నారు. ఇంకా శివానందరెడ్డి, సరస్వతి, గోవర్ధన్ రెడ్డి, సుధీర్రెడ్డి కూడా మాట్లాడారు. రచయిత లంకమల వివేక్ తన స్పందనను తెలియజేస్తూ ఈ కృషి తన వెనుక ఉన్న కుటుంబ సభ్యుల, స్నేహితుల, ఆత్మీయుల సహకారంతోనే సాధ్యపడిరదన్నారు. కార్యక్రమాన్ని ఇన్టుద నేచర్ సభ్యులు అరణ్య శేఖర్ సమన్వయం చేశారు. ఈకార్యక్రమంలో వివేక్ కుటుంబ సభ్యులు, యోగివేమన విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఆచార్య రమాదేవి, ఆచార్య కాత్యాయని, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా॥ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా॥ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది, శ్యాంప్రసాద్ రెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యదుభూషణ్ రెడ్డికి ఎలాంటి బాధ్యతలు వద్దు

### జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి



పులివెందుల మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో రిటైర్డ్ అధికారి మరియు పిడి యదు భూషణ్ రెడ్డికి ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని జిల్లా కలెక్టర్ కి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు. కడప జిల్లాలో రిటైర్డ్ ఆఫీసర్ అయిన యదు భూషణ్ రెడ్డిని ఎక్స్టెన్షన్ లో భాగంగా డ్వామా పిడి గా విధులు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సంఘం నిబంధనలో భాగంగా సర్వీస్ ఎక్స్టెన్షన్ చేసిన వారిని ఎన్నికల విధులలో నియమించరాదన్న నిబంధనల మేరకు మరియు యదు భూషణ్ రెడ్డి వైయస్సార్సీపి ప్రభుత్వం ఎక్స్టెన్షన్ అందించిన నేపథ్యంలో ప్రోటోకాల్ ఏర్పాటు చేసే బాధ్యతలను ఎదు భూషణ్ రెడ్డికి రెడ్డికి అప్పగించడం జరిగిందని ఇక్కడ అధికార దుర్వినియోగానికి అవకాశం ఉన్నందున ఎన్నికల ప్రక్రియలో ఉత్పన్నయ్యే సమస్యలను ఎన్నికల సంఘానికి నివేదించే సమయంలో భాషాపరమైన సమస్యలకు ఉత్పన్నమై తర్జుమా సమయంలో తారుమారే అవకాశం ఉన్నదని కావున వీటన్నిటిని పరిగణలోనికి తీసుకుని భూషణ్ రెడ్డికి ఎలాంటి బాధ్యతలు అప్పగించరాదని కోరారు.

# వైభవంగా గంగమ్మ జాతర ప్రారంభం

## సోమవారం నిండు తిరుణాల
## మంగళవారం మైలు తిరుణాల జాతర ముగింపు

లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజవర్గం లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర సోమవారం ప్రారంభం కానున్నది ఈ గంగమ్మ జాతరకు రాయలసీమ నుంచి కాక కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల నుంచి కూడా ఎక్కువ భక్తులు రానున్నారు గంగమ్మ తల్లి కోరికలు తీర్చే కల్పవల్లి అని కూడా పిలవబడుతారు కాగా ఈ ప్రాంతీయ వారందరూ కూడా కోరికలు కోరితే నెరవేరుతాయని ఓ నమ్మకముతో పూర్వం నుంచి కూడా ఓ నమ్మకం



**భారీ బందోబస్తు ఏర్పాట్లు :**

రాయలసీమలో ప్రసిద్ధి కాంచిన గంగమ్మ జాతర కు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ జీవన్ గంగాధర్ బాబు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 300 పైగానే పోలీసు సిబ్బంది ఏర్పాటు చేశామని ప్రతి చోట భక్తులకు ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాటు చేశామని అన్నారు డి.ఎస్.పి సిఐలు ఎస్ఐలు ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్ మహిళా సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై విష్ణువర్ధన్ హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ నాయక్‌లు పాల్గొన్నారు

# జగనన్నా ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, మేజర్ న్యూస్: జగనన్నా ఆరోగ్య సురక్ష రెండవ విడతలో భాగంగా శాస్త్రీ నగర్, టిబిరోడ్డు– 1, 2 సచివాలయాల పరిధి లోని ప్రజలకు వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిబిరాలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను అర్హులైన వారు తప్పక పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి. గృహ సారథులు ఆరవేటి సుబ్బయ్య, రాజేంద్ర, రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.








# బొగ్గు లారీ ఇసుక ట్రాక్టర్ ఢీ

## ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం పరిధిలోని ఏటూరు – కమలాపురం బ్రిడ్జి పై బొగ్గు లారీ – ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు. ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ రెండు భాగాలుగా విరిగిపోయింది. డ్రైవర్ ప్రసాద్ లారీ క్యాబిన్లోఇరుక్కుపోవడంతో జెసిబి సహాయంతో డ్రైవర్ ప్రసాద్ బయటికి తీశారు. వివరాల ప్రకారం కమలాపురం మండలం నళింగాయపల్లి కు చెందిన సాయి శివ ట్రాన్స్పోర్ట్ చెందిన లారీ విశాఖపట్నం పోర్టు నుంచి బొగ్గు లోడుతో వస్తుండగా కమలాపురం మండలం గుండుగారిపల్లె కు చెందిన ట్రాక్టర్ పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఒక దానికి ఒకటి ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజన్ రెండు భాగాలుగా విడిపోవడంతో పాటు లారీ క్యాబిన్ నుజ్జునుజ్జు అయింది. తీవ్ర గాయాల పాలైన డ్రైవర్ను జేసీబీ సహాయంతో బయటికి తీశారు. గాయాల పాలైన డ్రైవర్ కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన గల్లేల ప్రసాద్ (52) గా గుర్తించారు. జరిగిన జరిగిన ప్రమాదంలో లారీ డ్రైవర్ కు రెండు కాళ్లు ఇరిగగా ట్రాక్టర్ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. భాదితుడిని చికిత్స కోసం 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించారు.











# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న

**- ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి**
**- నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ**

వేంపల్లె మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన అందిస్తూ..దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ పాలన అందిస్తున్న ఘనత సిఎం జగన్ ధ్యేయమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాష్ట్రానికి, ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేశారన్నారు. నియోజకవర్గానికి సాగు నీరు తెప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ విగ్రహం సాక్షిగా చంద్రబాబు ఎన్ని పార్టీలతోనైనా, ఎంత మందితోనైనా జతకట్టిన వచ్చేది జగనన్న ప్రభుత్వమే అన్నారు. పేదల పక్షాన నిలబడి, పేదవాడికి అండగా నిలుస్తున్న జగనన్నకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నేత ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్, వైఎస్ఆర్ చేసిన మేలు ఎవరూ మర్చిపోనన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కృష్ణా జలాలు తెప్పించి సస్యశ్యామలం చేశారన్నారు. అలాగే హార్టికల్చర్ ఎంతో అభివృద్ధి చెందిందని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. సిఎం జగన్ పులివెందులను అన్ని విధాల అభివృద్ధి చేశారని, మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. కలలో కూడా ఊహించని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్. రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, షాదిఖాన కమిటీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.






## అమృత నగర్-2లో షేక్ బాబావల్లి ఆధ్వర్యంలో లో 300 మంది వైఎస్ ఆర్ సి పార్టీ లో చేరిక



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలో అమృత నగర్ 2 లో శాసనసభ్యులు రాచమల్లు సమక్షంలో ఆది వారం షేక్ బాబా వల్లి ఆధ్వర్యంలో లో వై సి పి లోకి 300 మంది చేరారు.చేరిన వారి లో హుసైన్ బీ, ప్రవీణ్, నూర్, కిషోర్, ఇస్సాక్, వంశీ, రవి తేజ, అంజుమన్, బాబా, అమన్ తదితరులు రు వై సి పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, వార్డు మెంబెర్స్ లక్ష్మి నారాయణ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సూరి, వై సి పి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడికి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు



చిట్వేలి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండల రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తూ నమ్మిన సిద్ధాంతాల కోసం ఒకే మాట ఒకే బాట అన్న రీతిలో రాజకీయాల నడుపుతున్న చెవ్వు శ్రీనివాసరెడ్డికి మండల వ్యాప్తంగా కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు దయచేసి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ప్రజా బాంధవుడికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మిట్టపల్లి వాసులు ఘనంగా కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. అలాగే చిట్వేలి మండలంలో చిట్వేల్ టౌన్ లో హాజరత్ రెడ్డి నరసింహ లాంటి వ్యక్తులు ఘనంగా బర్తడే వేడుకలు జరిపారు పేద ప్రజలకి బ్రెడ్డు పండ్లు పంచడం జరిగింది. రాజు గుంట చేర్లపల్లి నుండి కనకరాజా, లోకేష్, ఈశ్వరయ్య ,నారాయణ ,తేజ, హరినాథ్ రెడ్డి లాంటి యువకులు ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటూ ప్రజా బాంధవుడికి నీరాజనాలు పలికారు అలాగే పంట హరినాథ్ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇలా దాదాపు చిట్వేలి మండలంలో ఎక్కువ భాగం గ్రామాలలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి నిజంగా ప్రజాసేవకు కట్టుబడి ఉంటే నాయకుడికి ఎలా ప్రజలు అభిమానిస్తారు చెవ్వు శ్రీనివాసులురెడ్డిని చూస్తే అర్థమవుతుంది. పార్టీ కార్యకర్తల కోసం ఆయన అనునిత్యం పాటుపడుతూ వారి పాలిట ఆత్మబంధువయ్యాడు తన కార్యకర్తలకు ఎక్కడ సమస్య ఉన్నా తను అక్కడ ఉండడం కార్యకర్తల కుటుంబాలలో చెడు మంచి కార్యక్రమాలకు రెండూ కూడా కుటుంబ సభ్యుడిగా హాజరు కావడం ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించడం ఓర్పుతో నేర్పుతో రాజకీయాలు చేస్తూ చిట్వేలి మండలంలో నూతన వరవడి సృష్టిస్తున్న చెవ్వు శ్రీనివాసులరెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కార్యకర్తలు, అభిమానులు అభిలాషిస్తున్నారని తెలుస్తున్నది.

## చిత్తూరు జిల్లా గిరిజనుల విజ్ఞానం పరిశీలనకు డాక్టర్ రేటు ప్రధానం



కె.వి పల్లి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం దిగువ వగళ్ళ తాండకు చెందిన దప్పు నాయక్ కుమారుడు రాజేంద్ర నాయక్ ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చిత్తూరు జిల్లా గిరిజనుల విజ్ఞానం- పరిశీలన అనే అంశంపై తెలుగు శాఖ విభాగం అధ్య క్షులు పరిశోదన అంశాన్నికి పర్య వేక్షకులు ఆచార్యులు జే. అప్పారావు ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా డాక్టర్ రేట్ ను స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేంద్రనాయక్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రొఫెసర్ల సహకారం తోటి స్నేహితులు బంధువులు అండదండలతో చిత్తూరు జిల్లా గిరిజనుల విజ్ఞానం పరిశోధనకు గాను డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని తను జన్మించిన ఊరుకు తన కులానికి మేలు చేయాలని సంకల్పంతో విద్యను అభ్యసించడం జరిగిందని అన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిని అమర్నాథరెడ్డిని ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



సుండుపల్లె మేజర్ న్యూస్ : అన్నమయ్య కడప జిల్లా వైసీపీ పార్టీ కార్యకర్తలే వైసిపి పార్టీకి మూల స్తంభాలని కార్యకర్తలైనదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరంభం కాలేదని 2014 2019 ఎన్నికల సమయంలో వైసీపీ కార్యకర్తలు పార్టీకి ఎంతో అండ దండగా ఉన్నారని అలాంటి కార్యకర్తలను బాధ మరిచేదే లేదని వారి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని, కార్యకర్తల అభివృద్ధి వైయస్సార్ పార్టీ ముఖ్య ధ్యేయమని వైయస్సార్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతి థులుగా హాజరైన ఎంపీ మిథున్ రెడ్డి రాజ్యసభ సభ్యులు మేడ రఘు నాథరెడ్డి ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డి శాసనసభ అభ్యర్థి ఆకే పాటి అమర్నాథరెడ్డి లు అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నా పథకాలను 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ప్రజలకు నేరుగా పథకాలు అందించడంలో సమర్థమైన ముఖ్యమంత్రిగా పని చేశాడని అలాంటి వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చే నైతిక బాధ్యత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకార్యకర్తలకు ఎంతైనా ఉందని అన్నారు. అలాగే ఈ సందర్భంగా యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి, పర్యాటక డైరెక్టర్ యర్రపు అజంతా రాణి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు విజయసాగర్ రెడ్డిలు మాట్లాడుతూ మండల ప్రజలకు తాగునీటి సాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయని గత పది సంవత్సరాలగా సుండుపల్లి ప్రజలు తీవ్ర నష్టాన్ని చెవిచూస్తున్నారని సుండుపల్లి మండల ప్రజల కష్టాలను తీర్చే నైతిక బాధ్యత ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అమర్నాథరెడ్డి కి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి ఎంతైనా ఉందని అన్నారు.సుండుపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తే మరో పదేళ్లయినా సరే ఎంపీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకునే దానికి మండల వైసీపీ కార్యకర్తలు ముందు ఉంటారని మండల సమస్యలను పరిష్కరించే దానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని సభాముఖంగా అన్నారు. అలాగే శాసన సభ అభ్యర్థి ఆకేపాటి పార్టీ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ 2009లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తిమ్మసముద్రం బ్రిడ్జి, బెస్తపల్లి బ్రిడ్జి, రావడానికి కృషి చేశానని2014లో ఆ బ్రిడ్జిల్లేవు ఫస్ట్ ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డి పూర్తి చేశారని ఆ బ్రిడ్జ్ లు రావడానికి కారణం వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి ఎంతైనా ఉందని అన్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి2019లో ముఖ్యమంత్రి అయిన అనంతరంనవరత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజలు కు నేరుగా అందేటుగా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అలాంటి వ్యక్తిని మరొ కసారి గెలిపించుకునే నైతిక భాద్యత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉందని అన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని, పార్టీ నాయకుల మధ్య సమన్వయ లోపం ఉంటే సరిదిద్దుతే బాధ్యత నేను, ఎంపీ మిథున్ రెడ్డి తీసుకుంటామని, మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో నేను సహకరిస్తానని, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిని జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే సుండుపల్లి మండల అభివృద్ధికి కృషి కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు అపోహాలుకు పోవద్దు మా అందరు మద్దతుతోనే గౌరవ పెద్దలు ఆకే పాటి అమర్నాథరెడ్డిని రాజంపేట శాసనసభ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని తెలియజేశారు. కార్యకర్తలు నాయకులు ఒక కుటుంబం లాగా పనిచేసి ఎంపీ పెద్దనైన మిథున్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఆ కే పాటి అమర్నాథరెడ్డి గెలిపించుకునే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే రాజంపేట పార్లమెంటరీ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోవిడ్ మహమ్మారి పుట్టుకొచ్చి రెండు సంవత్సరాలపాటు చేయడం వల్ల అభివృద్ధి కి అడ్డుపడడం జరిగిందని, జరికోన ప్రాజెక్ట్ నుంచి కాలవలను నిర్మాణానికి ఎస్టిమేషన్ పూర్తయిందని, అలాగే రోళ్ళమడుగు నుంచి సుండుపల్లి మనరానికి తాగునీటిని అందించేందుకు కొంతమేర పనులు జరిగాయని అవి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఈసారి జరిగే అభ్యర్థుల సమన్వయ కమిటీ నుంచి ప్రతిపాదిస్తామని, పింఛా ప్రాజెక్టు పూర్తి అయ్యేదానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారని, చిన్న చిన్న లోటుబాటులోను సరిదిద్దడానికి మరో అవకాశం ఇవ్వాలని ప్రధప్రథమంగా మండల అభివృద్ధికి ఖచ్చితంగా కృషి చేస్తానని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థిగా నేను, శాసనసభ్యులుగా ఆకేపాటి అమర్నాథరెడ్డి పోటీ చేస్తున్నావని మరోసారి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తల సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతా రాణి, వైసిపి మండల యువ నాయకులు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి, విజయసాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, సర్పంచ్ శ్రీనివాసులు, రామా జయచంద్ర, సర్పంచులు ఎంపీటీసీలు,పెద్దినేని కలవ మైనార్టీ వైసిపి నాయకులు బేరిపల్లి రఫిక్, రాయవరం వైసీపీ నాయకులు రషీద్ భాష,రమేష్ బాబు, పవన్ కుమార్ రెడ్డి,సోంత వారి పల్లి బాబు రెడ్డి, బాబు రెడ్డి వైసిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం



మార్చి 18,19,20 వ తేదీలలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

తాళ్లపాక అన్నమాచార్యులు దర్శించి కీర్తించిన ఆలయానికి పూర్వవైభవం.

గాలివీడు,మేజర్ న్యూస్: మార్చి 18,19,20 వ తేదీలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. గాలివీడు మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధిలో వెలసిన అతి పురాతన వేంకటేశ్వర స్వామి ఆలయం పూర్వవైభవం సంతరించుకుంటోంది.సాక్షాత్తు శ్రీ అన్నమాచార్యుల వారు స్వయంగా గాలివీడు వేంకటేశ్వరున్ని దర్శించి 'తిమ్మి నాయడా'అంటూ కీర్తించిన కీర్తనలతో పులకించిన 13 వ శతాబ్దపు నాటి శ్రీవారి ఆలయం శిథిలావస్థ నుండి నేడు పునఃనిర్మాణ పనులు పూర్తిచేసుకుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముస్తాబవ్వడం పట్ల గ్రామస్థుల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాల ప్రాణప్రతిష్ఠ అనంతరం కళ్యాణోత్సవం కార్యక్రమాలను ఆగమనశాస్త్రం ప్రకారం నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో టీటీడీ పౌరోహితులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడును.చివరి రోజు మార్చి 20 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి కోలాటాలు, చక్కభజనలు,బృందావనం,

కాంతార,వివిధ దేవతామూర్తుల వేషధారణల్లో నృత్యాలతో బస్టాండు నుండి గేటు నాలుగురోడ్ల కూడలి వరకూ స్వామి వారి శోభాయాత్ర నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.ఈ మహోత్సవానికి విచ్చేయు భక్తులకు మూడు రోజుల పాటు పెద్దఎత్తున అన్నప్రసాధాల వితరణకు సన్నాహాలు చేశామన్నారు.

## ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి

### రవిచంద్ర ,గౌతమ్ పాఠశాలల్లో ఘనంగా స్వర- 2024 వేడుకలు



గాలివీడు,మేజర్ న్యూస్: ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా అడిషనల్ జడ్జి కృష్ణన్ కుట్టి పేర్కొన్నారు.ఆదివారం మండలం కేంద్రంలోని రవి చంద్ర ,గౌతమ్ పాఠశాలల వెల్ కమ్ స్వర - 2024 ఫేర్‌వెల్ డే వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు.వెల్ కమ్ స్వర 2024 సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వర -2024 సమావేశంకు అడిషనల్ జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టీ, రాష్ట్ర డి ఓ పి సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి ,జే సి ఎస్ కన్వీనర్ ఖాదర్ మొహిద్దీన్ ,మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు నాగ భూషణ్ రెడ్డి లు తదితరులు హాజరయ్యారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ జడ్జి కృష్ణన్ కుట్టి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకునే దశలోనే అన్నిరంగాలపై అవగాహన పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాణించి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. డి ఓ పి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. సమాజంలో విలువలు నేర్చు కోవాలని, జీవితంలో చదువు అనేది ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు గురువులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తన కాళ్లపై తను నిలబడాలని అంతేకాక మరొకరికి సహాయ సహకారాలు అందించే స్థాయికి ఎదగాలని సమాజంలో మంచి పౌరులుగా తయారవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాటశాల యాజమాన్యం శింటో ఇమ్మన్యుయల్,శైజు థామస్,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన క్రికెట్ ఫైనల్ పోటీలు

**బహుమతులు అందజేసిన బాణా వెంకట కొండారెడ్డి**



రాజుపాళెంమేజర్ న్యూస్: మండల స్థాయిలో కొర్రపాడు జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ఫైనల్ మ్యాచ్ తో ముగిశాయి. ఆ గ్రామానికి చెందిన జమాల్ ,నాగేంద్ర జట్లు ఫైనల్ మ్యాచ్ పోటీల్లో పాల్గొన్నారు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ పోటీల్లో జమాల్ జట్టు విజయం సాధించింది ఈ క్రికెట్ టోర్నమెంట్లో 12 జట్లు పోటీలో పాల్గొన్నాయి. గత నాలుగు రోజులుగా ఆ గ్రామానికి చెందిన ట్రాన్స్ పోర్టు అధినేత దాత బాణావెంకట కొండారెడ్డి సారథ్యంలో జరిగాయి. క్రీడల ను ప్రోత్సహించడమే లక్ష్యంగా మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిం చారు. ఈ పోటీల్లో విజేతైన జమాల్ జట్టుకు మొదటి బహుమతిగా రూ 20,000 వేలు రెండవ బహుమతిగా నాగేంద్ర జట్టుకు రూ 10,000 బహు మతులతో పాటు ట్రోఫీని కూడా బాణావెంకట కొండారెడ్డి అందజేశారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులు సంబరాలుచేసుకున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంఅందిస్తూ దాతగా బాణా వెంకట కొండారెడ్డి సమా జానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అటు యువతలో క్రీడారంగాన్ని ప్రోత్స హిస్తూ సినీ రంగంలో నిర్మాతగా నటుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ

**ఒక్కసారి గెలిపించండి మీ రుణం తీర్చుకుంటా - పుట్టా**



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీ, ఖాజీపేట మెయిన్ రోడ్డుల లో ఆదివారం మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ నేను రెండుసార్లు ఓడిపోయానని ఈసారి ఒక్కసారి నన్ను గెలిపించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని స్థానిక ప్రజలకు తెలియచేశారు.. పుట్టా సుధాకర్ యాదవ్ గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమాచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్ కు జమచేయడం జరుగుతుందని అదేవిధంగా బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, ఐ టి డి పి మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, నాగ శివారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు నంద్యాల సుబ్బయ్య వీరయ్య, జలీల్, సిద్ధారం ఖదిరుల్లా, హర్షద్, కమలాపురం ఫరూఖ్ , మునీర్, కేకే బ్రదర్స్ ,పుల్లయ్య నాయుడు, దాసరి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, రామసుబ్బయ్య, దాసరి వెంకటేశ్వర్లు, గోవిందు సుబ్బయ్య, బండి వెంకటేష్,,శివారెడ్డి,అచ్చుకట్ల జిలాన్, జండాల మహబూబ్ భాష, హబీబ్, నాగార్జున, జానకి రామ్ నాగేష్ నారాయణ, అంకాల్ , బండి చిన్న, పిచ్చినాయుడు, షమీ,సుబ్బారెడ్డి,రమణ,కృష్ణారెడ్డి,బుజ్జిరెడ్డి, రెడ్యం వెంకట రామిరెడ్డి, కమలాపురం గౌస్, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్యం రవీంద్రారెడ్డి,, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, గంగవరం కిషోర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, తదితర తెదేపానేతలు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు..

# మైనార్టీల చూపు కాంగ్రెస్ వైపు

కడప సిటీ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మైనార్టీ లందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పాలనలో మాత్రమే మైనారిటీలకు భద్రత, రక్షణ ఉంటాయని మైనార్టీలు నమ్ముతున్నారని 20 సూత్రాల మాజీ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం, కడప, రవీంద్రనగర్ లోని యు.ఐ. కళ్యాణమండపంలో దలాజక్ బద్రుద్దీన్ ఖాన్ మరియు పలువురు మైనార్టీలు తులసి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము పౌరసత్వ సవరణ చట్టం మొదలుకొని అనేక మైనార్టీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నదని, మైనార్టీలు అభద్రతాభావంలో ఉన్నారని అన్నారు. అటువంటి బిజెపి పొత్తు కోసం, ప్రాపకం కోసం రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు వైకాపా, టీడీపీ, జనసేనలు ప్రాకులాడటం శోచనీయమన్నారు. పై మూడు ప్రాంతీయ పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా, కబాళీలుగా, బానిసలుగా తయారవుతున్నారన్నారు. 'బి' అంటే బాబు, 'జె' అంటే జగన్ 'పి' అంటే పవన్ గా రాష్ట్రంలో బిజెపి తయారు అయింది అన్నారు. బాబు పార్టీకి ఓటు వేసినా ,జగన్ పార్టీకి ఓటు వేసినా, పవన్ పార్టీకి ఓటు వేసినా బిజెపికి ఓటు వేసినట్లేనని తులసిరెడ్డి కుండ బద్దలు కొట్టారు. మైనారిటీలకే కాకుండా దేశానికి, రాష్ట్రానికి కూడా బిజెపి ద్రోహం చేస్తుందన్నారు. బిజెపికి జగన్ రెడ్డి 'బజన్ రెడ్డిగా, చంద్రబాబు నాయుడు 'చెక్కభజన నాయుడుగా', పవన్ కళ్యాణ్ 'భజన కళ్యాణ్ నాయుడు'గా, మారడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగాల్లో ముస్లిం మైనారిటీలకు నాలుగు(4) శాతం రిజర్వేషన్లు కల్పించాయి. దీని వలన వేలాదిమంది ముస్లిం మైనారిటీలు డాక్టర్లు గా, ఇంజనీర్లుగా, గ్రూప్-1 ఆఫీసర్లుగా అయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా మైనార్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలు అమలు చేశార న్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లక్షలాదిమంది మైనార్టీలకు స్వయం ఉపాధి పథకాలు అమలు చేశాయి. మైనార్టీల కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు కాంగ్రెస్ ప్రభుత్వాలు నెలకొల్పాయన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలోని

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



మైనార్టీలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, సిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల నాగరత్న, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, సంఘ సేవకులు సలావుద్దీన్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, ఓ.బి.సి. జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరీపుల్ల, సుల్తాన్ మొహిద్దిన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సమీరా, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మామిళ్ళ బాబు, మామిళ్ళ నరసింహులు, ఆసిఫ్ అలీ ఖాన్, బాలం సుబ్బరాయుడు, బోరెడ్డి నరసింహారెడ్డి, వినయ్, అమర్, కోపూరి శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ సర్వతోముఖాభివృద్ధి కోసమే భాజపాతో పొత్తు

**- వైఎస్ఆర్సిపి తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు**
**- మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే ఎన్నికలలో బిజెపితో కలిసి పోటీ చేసేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు కుదుర్చుకున్నారని మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా స్పష్టం చేశారు.ఆదివారం పట్టణంలోని బెంగళూరు బస్టాండు నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు భారతీయ జనతా పార్టీతో కలిసి వెళ్లడాన్ని పూర్తిగా సమర్థిస్తున్నామని,ఈ పొత్తుతో మైనార్టీలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని,మీ అందరి హక్కులు కాపాడే బాధ్యత చంద్రబాబునాయుడు తీసుకుంటారన్నారు.ఎన్ఆర్ఐసి,సిఎఏ బిల్లును ముస్లిం మైనార్టీలకి వర్తించకుండా చంద్రబాబు నాయుడు చూసుకుంటారన్నారు.ప్రస్తుతం ఏపీలో పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయని,వైకాపా విధానాలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు.వైకాపా అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు టిడిపి,జనసేన,బిజెపి ఏకమయ్యాయన్నారు.ఈ కూటమితో వైకాపా నేతల్లో గుబులు మొదలైందన్నారు.అనంతరం సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారిన ఏపీకి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమన్నారు.సీఎం జగన్ చేతకాని విధానాలతో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు.త్వరలోనే అటు ఏపీ,ఇటు మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి,కట్టా దొరస్వామి నాయుడు,నాగూర్ వలి,షంషీర్,నాదెండ్ల శివ,సంగం హరి,గిరీష్ కుమార్,వేమయ్య,బాలమాలి శేఖర్,ఐవన్జి వైశ్య బ్యాంకు రమణ,జి.వి.నాయుడు,పూలకుంట్ల హరిబాబు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి: సరస్వతమ్మ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టీ సుంకసుల గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి తల్లి సరస్వతిమ్మ భార్య జ్యోతమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు . పూర్ టు రిచ్ అనే విధంగా మేనిఫెస్టో రెడీ చేసిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే కాకుండా తన కుమారుడు సుబ్బిరామిరెడ్డిని ఎమ్మెల్యే గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి సుంకేసుల గ్రామ నాయకులు, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఓబులేసు, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, లోకేష్, చెన్నారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి : డిఎస్పీ

మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపాలనే ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లి మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణం లో పోలింగ్ నిర్వహణ ధ్యేయంగా కేంద్ర సాయుధ బలగాలైన ఎస్ఎస్‌బి ఫోర్స్, సబ్ డివిజనల్ పరిధిలోని పోలీస్ అధికారులు సంయుక్తంగా మదన పల్లి పట్టణంలో ఆదివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక నక్కలదిన్నె నుండి సురభి కాలనీ గాంధీపురం పివిన్టిటి కాలనీ, సొసైటీ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, బీసెంట్ సర్కిల్, మల్లికార్జున సర్కిల్, బెంగళూరు బస్టాండు, అప్పారావు తోట, వెంకటరమణ స్వామి దేవాలయం వీధి, బెంగళూరు బస్టాండు, ఎమ్మెస్సార్ సర్కిల్, మెట్రో సర్కిల్, ఇందిరానగర్, మార్వురి వీధి, కృష్ణానగర్, ఎస్బిఐ కాలనీ, రామారావు కాలనీ తదితరాలలో ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలలో అభద్రత భావాన్ని తొలగించడానికి శాంతియుత వాతా వరణంలో పోలింగ్ జరిగేలా శాంతిభద్రతలే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్‌ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.

## నియోజకవర్గంలో పుత్తా నరసింహా రెడ్డికి పెరుగుతున్న ఆదరణ

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్



చెన్నూరు మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని 6 మండలాలలో పుత్తా గాలి విస్తోందని,మహిళలు,యువత, రైతులు పుత్తా నరసింహా రెడ్డి గెలుపు కోసం ఆయన వెంట స్వచ్ఛందంగా నడుస్తున్నారని ఎక్కడ చూసిన పుత్తాకు అపూర్వ ఆదరణ పెరుగుతుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఆదివారం ఆయన చెన్నూరు టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పుత్తా నరసింహా రెడ్డి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో దాదాపు నియోజకవర్గంలోని ప్రతి ఇంటి దగ్గరకు పోయి కార్యక్రమాలు వివరిస్తుంటే ఈ సారి నా ఓటు మీకే మా ఇంటి దగ్గరికి మీరు చాలా మార్లు వచ్చారని ప్రజలు అంటున్నారని తెలిపారు.ప్రజలకు తన అవసరం ఉంది అంటే వారి పక్షాన పోరాటం చేస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్నా, రోడ్డు మార్గానా ప్రమాదాలు జరిగినా,హాస్పిటల్స్ లో ఉన్నా, ఇంటి దగ్గర ఉన్నా అలాంటి వారి ఇంటికి పోయి పరామర్శించి నిత్యం ప్రజల్లో ఉన్న వ్యక్తి పుత్తా నర్సింహా రెడ్డి అని గుర్తు చేశారు.చంద్రబాబు నాయుడు దగ్గర అత్యంత గౌరవం,అభిమానం కలిగిన వ్యక్తి పుత్తా అన్నారు. 2014 నుండి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వములో అభివృద్ధి సంక్షేమము నియోజకవర్గంలోని అన్ని గ్రామ ప్రజలకు అందేవిదంగా పనిచేశారని గుర్తు చేశారు.పుత్తా ఎమ్మెల్యే అయితే కమలాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాడని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ అధ్యక్షులు ఆకుల చలపతి,కుందేటి కృష్ణయ్య యాదవ్,మంజూరు అహమ్మద్,మాబు, సుబ్బా రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితో టిడిపి పొత్తు రాష్ట్రాభివృద్ధికి విఘాతం

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ ఆరోపణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : బిజెపి తెలుగుదేశం జనసేనతో కలసి రాష్ట్రానికి మరణ శాసనం రాసింది.ఈ పొత్తు రాష్ట్ర అభివృద్ధికి విఘాతమని,ప్రజల అభీష్టానికి వ్యతిరేకమని,రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీతో తెలుగుదేశం - జనసేన పొత్తు పెట్టుకోవడం విశ్వాస ఘాతుకానికి పాల్పడటమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా నిరాకరించిన బిజెపితో భాగస్వామిగా ఎన్‌డిఎలో చేరుతున్నామని చంద్రబాబు ప్రకటించడం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనన్నారు.రాష్ట్ర ప్రజలతో తిరస్కరించబడిన బిజెపితో ఎందుకు పొత్తు పెట్టుకున్నారో తెలుగుదేశం రాష్ట్ర ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలన్నారు.2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు దేశం అంతా తిరిగి బిజెపి విద్రోహాన్ని,మతోన్మాదాన్ని ఎండగట్టారని,అదే బిజెపితో కలిసి ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి నమ్మబలకటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు.మత విద్వేషాలు రగిలించి మైనార్టీల మీద దాడులు చేస్తున్న బిజెపితో కలిసి మైనార్టీలను ఎలా ఆదుకుంటుంది?దళితులకు ఏం సమాధానం చెబుతుంది? దళిత,ఆదివాసీ,బలహీన వర్గాలను ఎలా ఉద్ధరిస్తుంది? స్టీల్‌ప్లాంటును మూసేయడానికి శ్రమ పడుతున్న బిజెపితో కలసి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతామంటే తెలుగు ప్రజలు ఎలా నమ్ముతారు? మహిళలకు ఏం సమాధానం చెబుతారో టిడిపి వివరించాలన్నారు.టిడిపి బిజెపికి పూర్తిగా లొంగిపోయి ఆ పార్టీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది.అనేక రాష్ట్రాల్లో అనుభవాలను చూస్తే బిజెపితో పొత్తు ధృతరాష్ట్ర కౌగిలి వంటిదేనని రుజువైందన్నారు.2014లో బిజెపితో పొత్తు పెట్టుకొని ఏమి సాధించారో తెలుగుదేశం శ్రేణులకు చంద్రబాబు చెప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో బిజెపిని బిజెపితో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం,జనసేన పార్టీలను నిరంకుశ వైసిపిని ఓడించాలని ప్రజలను కోరారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే బీజేపీతో చంద్రబాబు పొత్తు

### బీఎస్పీ రాష్ట్రఉపాధ్యక్షులు బందెల గౌతమ్ ఆగ్రహం



మదనపల్లె,మేజర్ న్యూస్ : తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపితో టిడిపి-జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి తప్ప ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం ఏమాత్రం కాదని బీఎస్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం పట్టణంలోని మదనపల్లి బిఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బందెల గౌతమ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఢిల్లీలో బిజెపి పెద్దల కోసం పడిగాపులు కాస్తూ ఆపార్టీతో పొత్తు కుదుర్చుకుని ఇది రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమని చెప్పడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలని మోసం చెయ్యడమేనన్నారు.ఎందుకంటే 2014 సంవత్సరంలో ఇదే తెలుగుదేశం,జనసేన పార్టీలు బిజెపితో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు సంవత్సరాల ఆరు నెలల పాటు కలిసి ఉండి అనంతరం భారతీయ జనతా పార్టీతో విభేదించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు నాయుడు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ప్రత్యేక హోదా ఇవ్వలేదని,ప్రత్యేక రైల్వే జోన్ కల్పించలేదని ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని,పోలవరానికి నిధులు ఇవ్వలేదని, ప్రత్యేక ప్యాకేజీకి నిధులు ఇవ్వలేదని,రాజధానికి నిధులు ఇవ్వలేదని,ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించని బిజెపిని తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో నల్ల చొక్కాలు వేసుకొని నిరసన తెలిపి కడుపు తరుక్కుపోతుందని ఆవేదనతో మాట్లాడినటువంటి మాటలు నేటితో పది సంవత్సరాలు గడుస్తోందన్నారు.బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి నేటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏమి ఏ ఒక్క అంశం నెరవేర్చని బిజెపితో నేడు ఏ మొహం పెట్టుకొని పొత్తు పెట్టుకున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ పొత్తు కేవలం తన అవినీతి కేసుల నుండి బయటపడడానికి మరియు తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం కాదని తెలియజేశారు.చంద్రబాబు నాయుడు,జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని బిజెపి ఢిల్లీ నాయకుల కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు.ఇప్పుడేదో పొత్తు పెట్టుకుని,బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏదో చేస్తోందని ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేయనంత మోసం ఏ రాజకీయ పార్టీ కూడా చేయలేదు కాబట్టి ఈ పొత్తులో ఉన్నటువంటి ఈ పార్టీలను,వైసిపిని ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రమణ, గంగాధర్, బాలాజీ, శ్రీనివాసులు, లక్ష్మీపతి, సంధ్య, మహేష్, ప్రసాద్, వేణు, కన్నయ్య, ఉత్తన్న, నల్లప్ప, రెడ్డెప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

### - ఏపీ ప్రయోజనాలను బిజెపికి తాకట్టుపెట్టిన వైసిపి,టిడిపి,జనసేన
### - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు సాహిల్ దాదా గాంధీ పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సదస్సు జరిగింది.ఈ సదస్సుకు దాదా గాంధీ ముఖ్య అతిథిగా హాజరుకాగా మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్,డాక్టర్ ఎస్.కే.బాషా,కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు షేక్ అల్లా బకాష్,ఉపాధ్యక్షులు మీనా కుమారి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్,అరిపుల్లా తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా దాదాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో ఘనమైందన్నారు.భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర అమోఘమైందన్నారు.భారతీయ జనతా పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత వారి విధానాలతో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాలన కొనసాగిస్తూ విభజించు పాలించు అనే విధానంతో ముందుకెళ్తున్నారని విమర్శించారు.జీఎస్టీ రూపంలో ప్రజలు ధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో వైసీపీ విధానాలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు.భాజపా పెద్దలు ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్లకు ధారాదత్తం చేస్తున్నారన్నారు.ముస్లింలపై దాడులు,దౌర్జన్యాలు జరుగుతున్న నోరు మెదపడం లేదన్నారు.బిజెపి పాలన నుండి దేశాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు.ఈ యాత్రకు దేశ ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.పార్లమెంటులో ముస్లిం వ్యతిరేక బిల్లులకు రాష్ట్రంలోని వైసిపి,టిడిపిలు మద్దతు తెలపడం సిగ్గుచేటన్నారు.అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా బకాస్ మాట్లాడుతూ బిజెపి అంటే బాబు,జగన్,పవన్ అని,వైసిపి,టిడిపి,జనసేనలకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనన్నారు.మదనపల్లి నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ఇంతమంది హాజరు కావడం కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తాను తెలియజేస్తోందన్నారు.చివరగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో అరాచకాల తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ అభయహస్తం పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.5 వేలు అందజేస్తామన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు.అటు దేశంలో రాహుల్ గాంధీ,ఇటు రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ముస్లిం మైనార్టీ సదస్సుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,నియోజకవర్గ మైనార్టీ సోదరి,సోదరీమణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు రాజంపేట సయ్యద్,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పఠాన్ ముబారక్ ఖాన్,మహబూబ్ పీర్,మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ,ఈశ్వరమ్మ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు !

### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేడు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా అధికారులందరూ ముఖ్యమంత్రి కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సోమవారం జరు గనున్న "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలో పథకాల వరాల జల్లులు

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల వరాల జల్లులను అందిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా... కడప నగర పాలక సంస్థ 1/1 వ పాత కడప సచివాలయం పరిధిలోని కార్పొరేటర్ ఆర్. చెన్నయ్య, రాజశేఖర్ రెడ్డి (బంగారు రాజా) ఆధ్వర్యంలో పాత కడప సచివాలయం వద్ద నుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా. అనంతరం ఆయన పలు వీధులు, ప్రాంతాల్లోని నివాసాలను సందర్శించారు.

